# విద్యార్థి వెలుగు

Volume II-Issue V

May 2019








# సార్వభౌమాధికారి



– సంపాదకీయం

" ఆయన పరలోక సేన యెడలను భూనివాసుల యెడలను తన చిత్తము చొప్పున జరగించువాడు"

– నెబుకద్నెజరు (క్రీ.పూ. 604–561)

దశాబ్దపు నిశ్శబ్దం తరువాత శ్రీలంకలో తిరిగి ప్రజల చూపులలో భయం, అభద్రత కనిపించాయి. 2009లో అంటే సరిగ్గా పది సంవత్సరాల క్రిందట తమిళుల కోసం పోరాడిన తమిళ టైగర్ల ఓటమితో శ్రీలంకలో కొంత ప్రశాంతత నెలకొంది. 26 సంవత్సరాలుగా జరిగిన సివిల్ వార్ 80,000 మంది పౌరుల విలువైన ప్రాణాలు కబళించింది. ఏప్రిల్ 21 ఈస్టర్ ఆదివారం ఏడు ప్రదేశాలలో జరిగిన బాంబు పేలుళ్ళతో శ్రీలంక మరలా ఉలిక్కిపడింది. ఈ ఘటనలో 321 మంది మృత్యుకౌగిలికి చేరుకోగా 500 కంటే ఎక్కువ మంది గాయాలపాలయ్యారు. 42 మంది విదేశీయులు కాగా ఎక్కువ మంది క్రైస్తవులు మరణించారు. వారిలో 45 మంది చిన్నారులు.

2012 జనాభాగణన ప్రాతిపదికగా 22 మిలియన్ల జనాభాలో 7.6 శాతం ప్రజలు శ్రీలంలో క్రైస్తవ మతానికి చెందినవారు. బౌద్ధమతం అవలంబించే ప్రజలు 70 శాతం కాగా హిందువులు 12 శాతం, ముస్లిములు 9.7 శాతం. ఈస్టర్ ఆదివారం నాడు కొలొంబోలోని సెయింట్ ఆథోని చర్చ్, నెగొంబో పట్టణంలోని సెయింట్ సెబాస్టియన్ చర్చ్, బట్టికలోవాలోని జియాన్ చర్చ్‌లో మానవ బాంబులు ప్రేలాయి. షాంగ్రిల్లా, సిన్నామ్ గ్రాండ్, కింగ్స్ బరీ, ట్రాపికల్ ఇన్ ఫైవ్‌స్టార్ హెూటల్స్‌లో కూడా ఆత్మాహుతి బాంబులు ప్రేలాయి.

శ్రీలంక ప్రధాని విక్రమ సింఘే ఒక తరాన్ని కోల్పోయామన్నాడు. ఏప్రిల్ 23ను జాతీయ సంతాపదినంగా ప్రకటించారు.

ఏప్రిల్ 16వ తేదీ ఫ్రాన్స్‌లోని చారిత్రక కట్టడమైన నోట్రే డామే కేథడ్రల్ చర్చిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. 12వ శతాబ్దానికి చెందిన ఈ చర్చిలో సోమవారం సాయంత్రం ఆధునికీకరణ పనులు జరుగుతున్న సమయంలో మంటలు చెలరేగాయి. 93 మీటర్ల శిఖరం పూర్తిగా కాలి, కూలిపోయింది. 850 ఏళ్ళ నాటి ప్రఖ్యాత నోట్రే డామే కేథడ్రల్ ఫ్రాన్స్ గుర్తింపు చిహ్నం అగ్నికీలలకు ఆహుతైపోయింది. ఫ్రాన్స్ ప్రజలకు ఈ చర్చితో విడదీయరాని బంధం ఉ ంది. ఫ్రెంచి విప్లవం, స్వాతంత్ర్య పోరాటం వంటి పలు చారిత్రక ఘట్టాలకు నోట్రే డామ్ కేథడ్రల్ సాక్షిగా నిలిచింది. నెపోలియన్ పట్టాభిషేకం కూడా ఈ చర్చిలోనే జరిగింది.

ప్రపంచంలో ఇలాంటి సంఘటనలెన్నో జరుగుతున్నాయి. కొన్ని వెలుగులోకి వస్తాయి. కొన్ని ఎవరికీ తెలియకుండానే సమసిపోతుంటాయి. కానీ దేవునికి అన్నీ తెలుసు. ఆయన సర్వజ్ఞాని. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు ఆయన సార్వభౌమాధికారాన్ని అర్థం చేసుకోవాలి. లేకపోతే విశ్వాసము, నిరీక్షణ విషయంలో ప్రశ్నలు తలెత్తుతాయి. అయితే మనం రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. మొదటిగా దేవుని వాక్యానికి మన విశ్వాసంపై, ప్రవర్తనపై పూర్తి అధికారాన్ని అంగీకరించడం. రెండవదిగా సృష్టి, ప్రత్యక్షత, విమోచన, అంతిమ తీర్పులలో దేవుని సార్వభౌమాధికారాన్ని ఒప్పుకోవడం. దేవుని సార్వభౌమాధికారాన్ని అర్థం చేసుకొని అంగీకరించినప్పుడు ఆయన అనుమతించిన ప్రతి పరిస్థితిని అవగాహన చేసుకొని, అందులో ప్రయాణిస్తూ విశ్వాసంలో బలపడగలం, నిరీక్షణతో ముందుకు సాగగలం.

బబులోను రాజు నెబుకద్నెజరు సహితం తన జీవితంలో హఠాత్తుగా వచ్చిన పరిస్థితుల ద్వారా ప్రయాణించిన తరువాత చివరిగా దేవుని స్తుతిస్తూ ఆయన సార్వభౌమాధికారానికి తలవంచాడు.

**దేవుని సార్వభౌమాధికారాన్ని అంగీకరించినపుడు విశ్వాసంలో బలపడి నిరీక్షణలో కొనసాగుతాం.**

**– యం. విజయ్ ప్రసాద్**

**May 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents

1. SERVANT LEADERSHIP *-lead like Jesus* 4

2. బర్నబా Boss కాదు -The Leader 8

4. ఎవరు నాయకుడు ? 14

5. గొప్ప, అద్భుతమైన గీటురాయి – దానియేలు దేవునికి బహుప్రియుడు 21

6. విలియం టిండేల్ (1494 - 1536) 22

7. వ్యక్తిగత బైబిల్ పఠనము అర్థ వివరణ (Interpretation) 24

8. PUBG -*The New Age Addiction* 27

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to
Ph. 7386598974/ 8074042465

**June: Relevance of UESI in this age**
**July: Prayer, August: Church**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com



## సాఫ్ట్ కాపీ వచ్చేసింది....!

'విద్యార్థి వెలుగు' ఇ. వర్షన్ మార్చి 2019 సంచికను యు.ఇ.యస్.ఐ. – టి.యస్. రాష్ట్ర కార్యాలయము నందు తేది 12-03-2019న మన రాష్ట్ర యు.ఇ.యస్.ఐ. అధ్యక్షులు సహో. టి. బెంజమిన్ ఫ్రాంక్లిన్ గారు, మన రాష్ట్ర కార్యదర్శి సహో. సుధీర్ కుమార్ గడ్డం గారు ప్రార్థించి విడుదల చేయడం జరిగింది.

సాఫ్ట్ కాపీ సబ్స్క్రిప్షన్ కొరకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించి మీ పేరు, మీ మొబైల్ నెంబరు, మీ ఇ-మెయిల్ ఐడిని ఎడిటర్, 'విద్యార్థి వెలుగు' మొబైల్ నెంబరు (9492813597)కు పంపగలరు.

**సబ్స్క్రిప్షన్ వివరములు**
**కొత్తగా సభ్యత్వము చెల్లించేవారు :**

విద్యార్థులు ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన మొత్తము 150-00 (సాఫ్ట్‌కాపీ + హార్డ్ కాపీ)

గ్రాడ్యుయేట్ ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన మొత్తము 300-00 (సాఫ్ట్‌కాపీ + హార్డ్ కాపీ)

జీవిత సభ్యత్వము (10 సం॥లు) స్వదేశంలోని వారికి 2000-00 (సాఫ్ట్‌కాపీ + హార్డ్ కాపీ)

జీవిత సభ్యత్వము (10 సం॥లు) విదేశంలోని వారికి 2000-00 (సాఫ్ట్‌కాపీ మాత్రమే)

**గతములో హార్డ్ కాపీ సభ్యత్వము చెల్లించి, సాఫ్ట్ కాపీ కావలసినవారు చెల్లించవలసిన మొత్తము**

విద్యార్థులు – 50-00,
గ్రాడ్యుయేట్లు – 100-00,
జీవిత సభ్యత్వం కలవారు – 500-00.

**"విద్యార్థి వెలుగు"**
**విద్యార్థి జీవితానికి వెలుగు**

– ఎడిటర్, విద్యార్థి వెలుగు.



# SERVANT LEADERSHIP
## *lead like Jesus*

### INTRODUCTION

Many times we take leadership skills from the business world and try to apply them to shepherding a flock of Christians, but these skills are often far from the type of leadership we see in the Bible. Several times in the gospels, Jesus also spoke of a different kinds of leadership, but ended with a touching summary- "... if anyone wants to be first, he must be the very last and the servant of all" (Mark 9:34), which is called Servant leadership. Shared leadership is one of the core values of UESI the second important aspect is the mentoring of servant leaders so these are the two important aspects either for the growth of the students ministry or the Church ministry.

### WHAT IS SERVANT LEADERSHIP ?

Servant Leadership is exercising true, godly leadership, just as Christ did when He washed the feet of His disciples on the night He was betrayed, and influencing, equipping, and empowering people to accomplish God's purpose and plan in His will. It is serving others unselfishly while influencing and empowering them to grow in a Christ-directed, purposeful direction. Being a leader in the church, in the fellowship or in the home for a husband, is never a forced responsibility, it is earning that respect because you love and care (1 Kings 3:9; Matthew 25:21; 2 Timothy 2:24). "Leadership" defines the responsibility. As believers we are all called to be servants. Servant-leaders who serve but do not lead may be wonderful servants but they are not servant-leaders. In God's kingdom, leaders serve us best by leading us and lead best by serving us. Leadership isn't about making our names known, It's about making God's name known. Becoming a servant leader is a continuous life-long process.

### WHAT IS NOT SERVANT LEADERSHIP ?

Oswald Sanders said, "True greatness, true leadership, is achieved not by reducing men to one's service but in giving oneself in selfless service to them" Servant leadership is not traditional styles of Autocratic (do as I say), Democratic (do as I do), Laissez-Faire (do as you choose) leaderships. It is a different style of Leadership, not new, but not used much. Key Difference: the leader SERVES the needs of the followers, rather than BEING SERVED. Manipulation, Political Self-Centered Agendas, and Exploitation, are all opposites. These types of leadership models may be the common approach - so it seems-but they will fragment, and even destroy our fellowship. The leadership for the church must come from the Jesus model, not the business model! Rotten leadership is more destructive than a legion of demons, as it corrupts godly principles and displays a twisted understanding of our call to follow Christ. It seeks its own, and not the Word. Samson was a Judge for Israel (Judges 13-16). His primary responsibility was to lead his people, and defeat the Philistines. He chose, instead, to party and pursue women to gratify his fleshly desires. The end result was that his strength was taken away; he was blinded and powerless. Only at the literal end of His life did he call upon God. He wasted his God given talents lendership abilities on foolish, meaningless gains and manipulation. How sad that so many of our church leaders are sailing in the same boat as Samson. They are provided precious opportunites both wonderful and but they sqander them, pursuing their own trends, personal needs, and desires at the expense of God's will.

**SERVANT LEADERSHIP IN THE CONTEMPORARY WORLD :**

The contemporary interest in servant leadership can be traced back to the writings of Robert Greenleaf who coined the phrase in 1970s. Greenleaf's (2002) conceptualization of servant leadership: "The Servant leader is servant first... It begins with the natural feeling that one wants to serve, to serve first. Then conscious choice brings one to aspire lo lead.... The difference manifests itself in the care taken by the servant - first to make sure that other people's highest priority needs are being served". Servant leadership is the key to a better world that people are in dire need of. One that is freer, healthier, more humane and more prosperous. In view of the current demand for more ethical, people - centered management, leadership inspired by the ideas from servant leadership theory may very well be what organizations need now. This is because it is a leadership style that is good for the leader as well as the led because it is ethical, practical and a meaningful way to live and be led. This leadership style

has been found to be positively related to trust, organizational citizenship behaviors, procedural justice, extra effort, organizational commitment, follower need fulfillment and a promotional mindset. Servant leadership is therefore a leadership style that should be embraced by today's organizations in order to enhance employee loyally, commitment and performance.

**DISTINCTIVENESS OF A SERVANT LEADER**

1. Christ-centered in all aspects of life (a voluntary servant of Christ)
2. Committed to serve the needs of others before his own,
3. Courageous to lead with power and love as an expression of serving.
4. Consistenly developing others into servant leaders, and
5. Continually inviting feedback from those who want to serve in order to grow towards the ultimate servant leader, Jesus Christ.

**CORE CONVICTIONS OF A SERVANT LEADER :**

These convictions are the heart and soul of the servant leadership.

1. A vision of who we are as people of God
2. A passion for what we are called to do in the ministry of God
3. An obsession for how we live together as a family of God.

**MODULE OF A SERVANT LEADER :**

1. The PASSION of servant leadership is grounded in a theology of ministry.
2. The POWER of servant leadership is rooted in a relentless pursuit of Christ likeness.
3. The PURPOSE of servant leadership is focused on effectively preparing the Body of Christ - the people of God - for mission and ministry.
4. The PLAN of servant leadership is biased toward spiritual formation and congregational transformation.
5. The PROOF of servant leadership is reflected in the qualitative growth of the led.

**JESUS CHRIST- THE SUPREME MODEL SERVANT LEADER**

Jesus leadership was paradoxical. He was the "greatest leader in the history of the world" He Possessed all authority in Heaven and on earth (Matthew 28:18). yet He was the world's utmost servant. Nouwen said, Jesus' leadership is that "in which power is constantly abandoned in favor of love. It is true spiritual leadership" Jesus willingly surrendered His position of power to humbly and sacrificially to serve mankind through death on the cross. Servant leadership is not easy nor is it natural. it is contrary to the self-centered tendencies of every human being. Many of the leaders (other than Jesus) identified herein in association with servant leadership had problems with sin. Abraham practiced deception out of fear (Genesis 20:1-15). Moses was guilty manslaughter (Exodus

2:11-14), David committed adultery (11 Samuel 11:1-5), Peter cowardly lied about his relationship with Jesus (Mark 14:66-72: John 18:25-27), and Paul was a conspirator to murder (Acts 7:54-8: 1). Consequently. Christians should seek to imitate Jesus above all others. Jesus said, "whoever serves me must follow me; and where 1 am, my servant also will be. My Father will honor the one who serves me" (John 12:26). Furthermore, "the greatest among you will be your servant. For whoever exalts himself will be humbled, and whoever humbles himself will be exalted" (Matthew 23:11-12). The person who aspires to genuine servant leadership seeks to follow the footsteps of Christ. Humility and sacrifice mark Jesus path, but ultimately, it is the paradoxical route to greatness in the kingdom of God.

**FROM THE LEGACY OF UESI**

UESI is growing in shared leadership since 1954 and God is using UESI to produce and supply servant leaders as nuts and bolts to the machinery of entire world both in spiritual ministry and secular sectors. God made UESI as an attraction to many on the globe only because of servant leadership and the most influencing trait in UESI to them is again servant leadership of UESI. Shared Leadership is a core value of UESI; Leadership in UESI is and shall be based on Christ - like humble servant hood. The



focus is loving being faithfull in stewardship of responsibilities for His sake and for His gory. There is no one - man - show in UESI. Decisions in the working of the movement will be made by waiting upon humbly depending on the leading of the Spirit, and coming for a consensus with those who are called to give direction to the movement.

**CONCLUSION**

Jesus statemt "I am among you as the one who serves" (Luke 22:27) This verse has made scholars and practitioners point to Jesus Christ as the forefather of servant leadership. God planted us as agents to transform the society to lived as a servant leader. As leaders, we must have a consuming, passionate, compelling inner picture of who we are as the people of God, how we may live together as the family of God, what we are called to do with our lives in the work of God. Servant leadership is the transfer of this vision. We must transfer our vision of ministry to those whom we have care they in turn will transfer their vision to others. Leadership is a quality that everyone can have if they choose to willingly set their life to serve God and others. Robert K. Greenleaf said, "The great leader is seen as servant first".

***- Bro. K. Gabriel, Staff, Hyderabad.***






# బర్నబా Boss కాదు - The Leader

**పరిచయం :**

Character studies of Bible heroes are of great value for the church. Many Bible studies walk through the lives of Joseph, Moses, David, the Apostle Paul, or Peter for great profit.

The Bible also contains some hidden gems, more "behind the scenes" type of characters including Barnabas.

బర్నబా అను పేరునకు అర్థము "ఆదరణ పుత్రుడు / హెచ్చరిక పుత్రుడు"

బర్నబా లేవి గోత్రమునకు చెందినవాడు ఆయనకు అతని తలిదండ్రులు పెట్టిన పేరు "యోసేపు", అపోస్తలులు పెట్టిన పేరు "బర్నబా". మనం అందరం అపోస్తలులు పెట్టిన పేరుతోనే ఆయనను బర్నబా అని గుర్తుపెట్టుకొంటున్నాము. బర్నబా అపోస్తలుల కార్యములలో 23 సార్లు మరియు పౌలు పత్రికలలో 5 సార్లు ప్రస్తావించబడ్డాడు.

**నాయకత్వపు లక్షణములు :**

బర్నబా గురించి బైబిల్‌లో చాల తక్కువ వివరణ కనబడుతుంది మరియు బర్నబా గురించి బహు అరుదుగా ప్రసంగములు వింటాము అయినప్పటికి మనం జాగ్రత్తగా గమనిస్తే బర్నబా జీవితములో నుండి మంచి లక్షణములు ప్రత్యేకముగా నాయకత్వపు లక్షణములు నేర్చుకోగలము.

1. అయన ఒక ఆదరణ పుత్రుడు – అర్పించుకొన్న పుత్రుడు (అ.కా. 4:36)
2. పరిశుద్ధాత్మ చేత నింపబడి, నడిపించబడే వ్యక్తి (అ.కా. 11:24)
3. నమ్మకమైన వాడు / నమ్మదగిన వాడు (అ.కా. 11:29-30)
4. ఒక ప్రవక్త (అ.కా. 13:1), ఒక అపోస్తులుడు (అ.కా. 14:14)
5. ఒక బోధకుడు (అ.కా. 11:23,15:35)
6. ఒక నాయకుడు – నాయకులను తయారు చేస్తాడు (అ.కా. 11:25,15:39)
7. ఒక సేవకుడు (అ.కా. 13:2-3)

పైపైన కాదు సుమా మనం జాగ్రత్తగా పరిశీలించి చూస్తే ఇన్ని మంచి లక్షణాలు మనకు బర్నబాలో కనబడతాయి.

**1. అయన ఒక ఆదరణ పుత్రుడు – అర్పించుకున్న పుత్రుడు (అ.కా. 4:36)**

బర్నబా అసలు పేరు యోసేపు కానీ అపోస్తలులు ఆయనకు బర్నబా అని పేరు పెట్టారు, బర్నబా అంటే "ఆదరణ కలిగించువాడు / సరిదిద్దువాడు/ హెచ్చరించేవాడు" అని అర్థం. బర్నబా తన పేరుకు తగినట్లుగా అనేకమందిని భౌతికంగా మరియు ఆధ్యాత్మికంగా ఆదరించాడు.

**బర్నబా అర్పణ మరియు సమర్పణ :**

బర్నబా అర్పణ మరియు సమర్పణ మన అందరికి స్థిరమైన మాదిరి. బర్నబా తనకు కలిగిన సమస్తమును అమ్మి ప్రభువు సేవకై అపోస్తలుల పాదాల యొద్ద పెట్టాడు. ప్రభువునకు సంపూర్ణముగా సమర్పించుకున్న వ్యక్తి మాత్రమే ఇలాంటి అర్పణ ఇవ్వగలడు (మార్కు 10 :21) యేసు అతని చూచి అతని ప్రేమించి నీకు ఒకటి కొదువగానున్నది, నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు నీకు ధనము కలుగును, నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను. 22వ వచనం అతడు మిగుల ఆస్తిగలవాడు, గనుక ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని, దుఃఖపడుచు వెళ్లిపోయెను. సమర్పణ లేని వ్యక్తి యొక్క అర్పణ ప్రభువును సంతోషపరచలేదు.

CT Studd గారు తనకు వారసత్వముగ వచ్చిన 29,000 (Today the same amount would be worth more than 25 million U.S. dollars.) మొత్తాన్ని ప్రభువునకు అర్పించిన నా అభిమాన సేవకుడు.

ఒకవేళ బ్రదర్. బర్నబా గారు, సి.టి. స్టడ్ గారు మన ఇ.యు, ఇ.జి.ఎఫ్ సభ్యులు మరియు స్టాఫ్ వైపు చూసి మా లాగా మీరు ప్రభువునకు సమర్పించుకొని మీకున్నవి ప్రభువు పాదాల యొద్ద అర్పించగలరా ? అనే వారి ప్రశ్నకు /సవాలుకు మనము ఇచ్చే జవాబు ఏమిటి ?

బర్నబా అర్పణ ఆర్థిక ఇబ్బందులలో వున్న బీద విశ్వాసుల అవసరాలు తీర్చి ఆదరించింది అలాగే ఆయన సమర్పణ ఆధ్యాత్మిక దారిద్ర్యములో వున్న విశ్వాసులను ఐశ్వర్యవంతులుగా చేసింది. ఇప్పుడు మన యు.ఇ.యస్.ఐ – టి.యస్ పరిచర్యకు బర్నబా లాంటి నాయకులు ఎంతో అవసరం.

**2. బర్నబా పరిశుద్ధాత్మ చేత నింపబడి, నడిపించ బడే వ్యక్తి (అ.కా. 11:24)**

త్రిత్వములో ఒకరైన పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివాసిస్తూ మనలను నడిపిస్తాడు.

అపొస్తలులు, ఆదిమ సంఘము పరిశుద్ధాత్మ నింపుదల, అయన నడిపింపు ప్రామాణికంగా బ్రతికారు మరియు దేవుని సేవ చేశారు. బర్నబా కూడా ఆత్మ నింపుదల కలిగినవాడు (అ.కా. 11:24) బర్నబాని ప్రభువు సేవకు ప్రతిష్టించమని పరిశుద్ధాత్మ దేవుడు ఆదిమ సంఘాన్ని ఎంత ప్రేరేపించాడో (అ.కా. 13:2-3)లో మనం చూడగలం.

దేవునిలో జీవించాలన్న ఆయనను సేవించాలన్న పాత, క్రొత్త నిబంధనల నియమం ఒక్కటే, అది ఆయన ఆత్మ ద్వారానే. జెకర్యా4:6 "...శక్తిచేత నైనను బలముచేత నైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." మన దేవునికి కావలిసినది ఆవేశంతో నిండిన సేవకులు, నాయకులూ కాదు కానీ అయన ఆత్మతో నింపబడినివారే. ఆదిమ సంఘములో బర్నబాతో సహా ఎవరిని పలకరించిన ఆత్మ జరిగించిన కార్యములే వారి సంభాషణల అంశం, ఎవరిని తేరి చూసినా పరిశుదాత్మ నింపుదలే, అయన తేజస్సు వారిని ఆవరించి ఉండేది. (అపోస్తలుల కార్యములకు మరో పేరు పరిశుద్ధాత్మకార్యములు)

పరిశుదాత్మ నింపుదల మరియు నడిపింపుతో ఆదిసంఘ సేవకులు / నాయకులు పరుగులు తీస్తూ (అ.కా. 8:29–30, 13:9–10, 7:55 ) పౌరుషంతో, ప్రాణాలకు తెగించి ప్రభువుని సేవించారు. అలాంటి నాయకులూ సేవకుల కోసం బీడుభూములు ఎదురుచూస్తున్నవి.

**3. నమ్మకమైన వాడు / నమ్మదగిన వాడు (అ.కా. 11:29-30)**

బర్నబా దేవుని ఎదుట నమ్మకమైనవాడు, తన ఆస్తి మొత్తాన్ని ఎంతకైతే అమ్మినాడో అది అంతా అపొస్తలుల పాదాల యొద్ద ఉంచాడు, అననీయా సప్పీరా లాగా దాచుకోలేదు సుమా! (అ.కా. 4:36–37).

ఒకాయన ఇలా అన్నాడు "మనిషి నమ్మకత్వము అతను ఇచ్చేటపుడు, తీసుకునేటపుడు గమనించి చెప్పొచ్చు". ప్రతి క్రైస్తవ నాయకుడు /సేవకుడు "దేవునివి దేవునికి మరియు కైజరువి కైజరుకు నమ్మకముగా ఇవ్వవలెను".

బర్నబా దేవుడు తనకు అప్పగించిన సేవను / భాధ్యతను ఎంతో నమ్మకముగా చేసాడు, దేవుడు నిన్ను నన్ను నమ్మి ఏ పని అయినా అప్పంగించగలడా? బిల్లీగ్రేహం గారు తన సేవ ప్రారంభ దినాలలో "నన్ను నమ్ము ప్రభువా అని ఏడ్చి ప్రార్థించేవాడట" మనం కూడా అలా ప్రార్థిస్తే ఎంత ధన్యులం. "దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా ఉండినట్టు–హెబ్రీ 3 :2" మోషే వంటి మనసు ప్రభువు మనకు అనుగ్రహించును గాక.

బర్నబా మనుషుల ఎదుట కూడా నమ్మకమైనవాడే. బర్నబాను అన్నివిషయాలలో ఆదిసంఘము నమ్మి బాధ్యతలను అప్పగించింది. ఆర్థిక సంబంధమైన బాధ్యత చాలా శోధనకు గురిచేసే బాధ్యత, చాలామంది, చాలా క్రైస్తవ సంస్థలు, వ్యవస్థలు ధనమోసములో కొట్టుకొని యూదా ఇస్కరియోతులా చావ సిద్ధముగా ఉన్నాయి కొన్ని ఇప్పటికే చచ్చాయి. మన UESI సీనియర్ గ్రాడ్యుయేట్ ఒక పెద్ద సంఘములో కోశాధికారిగా వుండి ఎంతో నమ్మకముగా తన బాధ్యతలు నిర్వర్తించాడు, ఆ అన్న 50 పైసలుతో సహా అకౌంట్ బుక్‌లో లెక్కలు చూపారు. ఎంతో గొప్ప మాదిరి మన పెద్దలు బర్నబా వలె మన ముందు ఉంచారు.

**4. బర్నబా ఒక ప్రవక్త (అ.కా. 13:1), ఒక అపోస్తలుడు (అ.కా. 14:14)**

పరిశుదాత్మ దేవుడు బర్నబాను ఒక ప్రవక్త (అ.కా. 13:1), ఒక అపోస్తలుడు (అ.కా. 14:14) గా సంబోధించుటకు ఎంతో ఆనందపడ్డాడు.

ప్రవక్త అంటే దేవుని మాట ప్రకటించేవాడు, దేవుని నోటి బూరవంటివాడు, మరియు దేవునికి మానవునికి మధ్యవర్తి.

దేవుడు – ప్రతి ప్రవక్తను తన వాక్యమును భుజించమన్నాడు, వాక్యంతో నోటిని నింపుకోమన్నాడు. బర్నబా దేవుని మాటలతో నింపబడిన వ్యక్తి, ప్రభువు నామంలో వ్యక్తులను హెచ్చరించేవాడు. అందుకే అయన పేరు బర్నబా. (సొంత మాటలు దేవుని పేరిట చెప్పేవారు అబద్ధ ప్రవక్తలు) నిజమైన ప్రవక్త అనునిత్యము దేవుని మాటకు చెవియొగ్గుతాడు మరియు ఆయనకు అందుబాటులో వుండి ఆయనమీద ఆధారపడతాడు.

అపోస్తలుడు అనగా ప్రభువైన యేసుక్రీస్తుని వ్యక్తిగతముగా చూసి ఎరిగినవాడు. అయన అద్భుతములు చూసినవాడు, అయన మరణ పునరుత్థానానికి, అయన ఆరోహణకు సాక్షి, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభువు సాక్షి. (బర్నబా మొదటి 70 మంది శిష్యులలో ఒకడు అనే వాదన కూడా ఉంది)

జీవవాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను తండ్రి యొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియ పరచుచున్నాము. (1 యోహాను 1:1–2)

**5. ఒక బోధకుడు (అ.కా. 11:23,15:35)**

బర్నబా బోధించుటకు ఎల్లపుడు సిద్ధముగ ఉండేవాడు, ఆయన ప్రసంగములు చాల క్లుప్తముగా, సూటిగాను మరియు సందర్భానుసారముగా ఉండేవి. నాయకునికి / సేవకునికి ఆత్మ నింపుదలతోపాటు, చక్కని వాక్‌శక్తి కలిగి ఉంటే అది శ్రోతలకు ఎంతో దీవెన. అందుకే కాబోలు అపోస్తలుడైన పౌలు దేవుడు తనకు వాక్‌శక్తిని అనుగ్రహించు లాగున ప్రార్థించమని ఒక సంఘాన్ని కోరుతాడు.

అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిరహృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను. వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనములకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి. (ఆ.కా. 11:23,26)

అయితే పౌలును బర్నబాయు అంతియొకయలో నిలిచి, యింక అనేకులతో కూడ ప్రభువు వాక్యము బోధించుచు ప్రకటించుచు నుండిరి. (ఆ.కా. 15:35)

**6. నాయకుడు నాయకులను తయారు చేస్తాడు (అ.కా. 11:25,15:39)**

రవి జెకర్యా గారు ఫ్రెడ్ డేవిడ్ గారిని జీవితాంతము గుర్తించుకొంటాడు కారణం ఫ్రెడ్ డేవిడ్ గారు ఒక బ్లూ గిడియోన్ బైబిల్‌ని మరణ పడక మీద ఉన్న రవికి హాస్పిటల్‌లో అందజేశాడు. అందువల్ల రవి జెకర్యా గారు ప్రభువును తెలుసుకొని మారుమనస్సు పొందారు. ప్రభువు చేత బలముగా వాడబడుతున్నారు.

ఆలాగే అపోస్తలుడైన పౌలు మరియు జాన్ మార్క్, బర్నబా గారిని వారి జీవితాలలో ఎన్నడూ మరిచిపోలేరు కారణం వారు అంత గొప్ప నాయకులు కావడానికి ప్రభువు బర్నబాని వాడుకొన్నాడు.

అంతట అతడు సౌలును వెదకుటకు తార్సునకు వెళ్లి అతనిని కనుగొని అంతియొకయకు తోడుకొని వచ్చెను. (అ.కా. 11:25)

**7. ఒక సేవకుడు (అ.కా. 13:2-3)**

బర్నబా లేవి గోత్రికుడు కావున ఆయన సాధారణముగా సేవను ఇష్టపడతాడు, ఎందుకంటే లేవి గోత్రము దేవుని పరిచర్య నిమిత్తము ఏర్పర్చబడిన వంశము. సాధారణముగా యాజకులు స్థిరపడిన సమాజ మందిరాలలోనే సేవ చేయుటకు ఇష్టపడతారు. క్రొత్త ప్రదేశాలు, అందుబాటులో లేని ప్రదేశాలలో సేవను ఇష్టపడరు. కానీ బర్నబా అలాంటి ప్రదేశాలలో పరిచర్యను కోరుకున్నాడు. బర్నబా సేవ నిమిత్తము ఆయన ఆస్తిని వదులుకున్నాడు, తనకున్న సౌకర్యములు వదులుకున్నాడు, బర్నబా సొంత స్థలం 'ది ఐలాండ్ అఫ్ సైప్రస్' ఎంతో సుందరమైన ఐలాండ్, ఆ ప్రదేశాన్ని వదలి సుదూర ప్రాంతాలకు ఒక మిషనరీ వలే వెళ్లాడు. ఆత్మ నడిపింపుతో ఆదిసంఘము పంపిన చోటికి విధేయుడై వెళ్ళాడు.

బర్నబా అంతియొకయ సంఘ పరిచర్య చేసాడు, ఘనమైన సేవచేసాడు. అందుకే అంతియొకయ సంఘమును క్రైస్తవులు అని మొదట ఈలోకం పిలిచింది. ఆయన సేవా ఫలితాన్ని అ.కా. 11:24లో స్పష్టముగా చూడగలము. 24 అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు. బహుజనులు ప్రభువు పక్షమునచేరిరి.

**ముగింపు :**

Barnabas left a tremendous legacy. All of the above Qualities prove Barnabas to be a strong man of faith that left a lasting legacy and stored up for himself a lucrative inheritance in Heaven.

Go deeper with Barnabas and be challenged to invest your life wisely.

– సహో. సి. హెచ్. ప్రభాకరరావు,
స్టాఫ్, మెదక్ జిల్లా.






## THIRD EXECUTIVE COMMITTEE MEETING OF 2018-19 DIGEST:

**(Which was held on 4th March,19)**

**WORKSHOP :**It was resolved to conduct a Workshop on " English Language skills, Etiquette and Personality Development" from May 11(6PM) - May 15(2PM) at TSSC, Jinnaram .

**VV SOFT COPY:** EC has resolved to make available the soft copy of 'VidyarthiVelugu'magazine through 'cTunes' app.

**SSC CONF :**The Student members have expressed to conduct the State students conference once in every three years (possibly, in the year of REGCON). EC has resolved to elicit the opinion from all District coordinators.

**SSC CORPORATE DECISIONS :** EC has resolved to communicate the corporate decisions taken by representatives from various districts in the State Students Conference , to the respective District coordinators & Regional coordinators for reflection and taking needed action.

### District wise Corporate Decisions:

**I. Karimnagar District :**

s

**Karimnagar Girls :**

1.To reach unreached places
2. Concentrate more on personal evangelism

**II. Hyderabad District :**

1. Connecting with local churches if their doctrines are biblical
2. Plan district/division level prayer weeks regarding unreached areas

**Hyderabad Girls :**

1. Visiting Coaching centers and premier institutes
2. Accepting the students of modern culture & preaching Gospel to them
3. Encourage the students to attend all evangelical churches to get the student contacts

**Hyderabad Urban Students Ministry :**

1. Prayer concern for students/people around us.
2. A deeper and strategic Bible Study planning
3. Gospel evenings at homes and friends
4. Strengthening music team to reach colleges and to conduct programmes like flash mobs

**III.Medak :**

1. One to one interactions in ST and BC hostels
2. one day programme about UESI
3. Decided to start EBS cells at JNTU, IITH and MNR campuses
4. Prayer walks once in two weeks and fasting prayer on every 2nd Friday

**IV.Nizamabdad :**

1. Fasting prayer for unreached places by senior students once in month (Armoor, Bodhan, TU Dairy technology hostels)
2. Preparing successors by passing on vision to junior students by motivating and training local students
3. Encouraging senior students to join in universities and to do ministry

**V. Warangal :**

1. Focusing more on working of MPC and mentoring
2. Follow up of migrating students who come to Warangal and outgone students from Warangal

3. Encouraging EU&EGF members to identify students at their native places and attach them to corresponding EU / Pioneering incharge

**VI.Khammam:**

1. weekly once Fasting prayer
2. To have good relationships with unbelievers
3. Encouraging EU&EGF members to identify students at their native places (Villages) and attach them to corresponding EU / Pioneering incharges

**VII. Rangareddy:**

1.To have good relations with churches, introduce our vision and seek their cooperation
2. programmes to equip senior students in Ibrahimpatnam
3.Focus on premier institutions and on Shankarpally zone
4.Prayer walks on every first Sunday

**VIII.Adilabad:**

1. To have fasting prayer on every 1st Saturday for students
2. Concentrating qualitative bible studies
3. Survey on local college trends and churches and the problems of students

**IX.Nalgonda :**

1. To have a retreat on personal evangelism
2. Prayer walks in unreached areas by dividing into groups
3. To reach and follow up of students from Christian background

**X.Mahabubnagar :**

1. Reaching colleges and to do prayer walks as individuals and groups
2. Reaching Palamuru University by 2020
3. Encourage more students to take Bible Studies
4. Student Equipper program and follow up

**FOCUS AREAS FOR THE NEXT YEAR:** EC has resolved to increase the number of Focus areas to be adopted for the coming academic year , in consultation with the District coordinators.

**ESAF WORKSHOP FOR SELF EMPLOYMENT :**EC has resolved to circulate the information regarding ‘ Entrepreneurship workshop by ESAF’ due to be conducted in November,19 at Namburto the members of the constituency and encourage interested members to attend it.

**MISSIONS RETREATS :**EC has resolved to encourage all affiliated and functional EU’s to conduct Missions retreats in their places every year. The same will be communicated to the respective D.Co’s

**CONTRIBUTIONS TO NATION THROUGH STATE** : EC has resolved to encourage all the treasurers of Local EU’s and EGF’s to send their contribution for National UESI to UESI-TS State Office, which will be re-routed to UESI National office. This will help in assessing and monitoring the contribution by the constituent units to National UESI. The amounts thus sent may clearly be informed to the UESI TS office by the respective units for proper accounting.

**REGIONAL LEVEL LEADERS ORIENTATION PROGRAMME:**EC has decided to conduct Regional level Leaders Orientation programs for EU & EGF Presidents, Secretaries and Treasurers.

**APPOINTMENT OF E.U . PRESIDENT:** EC has decided that all Affiliated E.U’s should invariably have an E.U President.

**PLANNING OF TS COUNCIL’19 (AGM):**The detailed planning of UESI-TS council 2019 was done as follows:

Theme : Acts 4:13

Dates : 10th & 11th ,May 2019, Venue : TSSC, Jinnaram

**Yours in His cause**

**A. Justin Anandraj**
Secretary- UESI-T.S.




Title of the book :
**Out of the comfort zone**

Author of the Book :
**George Verwer**

Publisher of the Book :
**OM Publishers**

Number of Pages :148 Pages

Cost : Rs. 49/-




**<u>Content of the Book</u> :**

1. God's Grace on Mission work
2. We are his witnesses
3. Taking the Lead
4. Mission Mobiliser
5. Future Mission work in the world

**<u>Review of the Book :</u>**

Yes, I really say, it's a special number for the men and women who were in expansion of his Great Kingdom. I got more benefit from this special number. I strongly recommend to read this book, those who were in Christian ministry, especially servant leaders who long for greater reality in the whole body of Christ.

This book will challege you to step out of your comfort zone and adjust your view of how missionary work is being done.

I hope that young students, Graduates, who would willing to be leaders in Gods Great kingdom work, will read it. I believe it will give a greater vision of that which burns in my heart for Pioneering work.

**<u>About the Author :</u>**

George Verwer is known throghout the world as Motivator and Mossion Mobiliser. He has managed to write a book that is humble and hard hitting at the same time. He is author of several other books like "Revolution of Love and Balance", "Hunger for Reality", "No turning back". He has an international Preaching Ministry around the Globe. He live in England with Drena, his wife.

**- B. Chandram**, Staff Co-ordinator
Mancherial, UESI-TS.



# ఎవరు నాయకుడు ?

రాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తను చేస్తున్న కంపెనీలో మేనేజర్ క్యాడర్ తనది. భార్య లత. ఇద్దరు పిల్లలు. లత ఇంటి దగ్గరే ఉంటూ పిల్లల్ని చూసుకుంటూ వుంటుంది. రాజు అయితే ఎంతో బిజీ. రాజు వాళ్ళ అమ్మ కమలమ్మ వాళ్ళతోనే ఉంటుంది. వయస్సులో పెద్దదైనా ఎంతో హుషారుగా ఇంటిపనులు, పిల్లల పనులు చూసుకుంటుంది. కమలమ్మ గారు విశ్వాసి. ఖాళీ సమయాలలో బైబిల్ చదవడం, అందరి కొరకు ప్రార్థించడం ఆమె పని. బైబిల్లోని లోతైన విషయాలు చదివి అర్థము చేసుకోవడం, చర్చిలోని స్త్రీల సమాజములో దేవుడిచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవడంలో చాలా బిజీగా ఉంటుంది. లత పిల్లలతో రోజంతా గడిపేది. చురుగ్గా పనిచేయడం ఆమె చేతకాదు. వీలయినంత త్వరగా తన భర్త ఇంటికి వస్తే పిల్లల్ని అప్పగించి విశ్రాంతి తీసుకోవాలి అనుకొని ఎదురు చూసేది. రాత్రంతా నిద్రలేక ఆఫీస్ వర్క్ ఎక్కువవడం చేత అలసిసొలసి ఇంటికి వచ్చిన భర్తకు విశ్రాంతి తీసుకొనే సమయం ఇవ్వకుండా పిల్లల్ని అందించేది. భార్యపై అతిప్రేమతో ఏమనకుండా పిల్లల్ని తీసుకొనేవాడు. ఇదంతా చూస్తున్న కమలమ్మ మనసు తరుక్కుపోయేది.

రాజుకు వీకెండ్స్‌లో సెలవే అయినా మినిస్ట్రీ పనులతో బిజీగా ఉంటాడు. చర్చ్ పనులు కూడా చూస్తుంటాడు. చర్చిలో పిల్లలు చేసే అల్లరి అందరికీ అభ్యంతరకరంగా ఉండేది. చర్చి మధ్యలో పిల్లలు ఏడిస్తే తనే బయటకు తీసుకెళ్ళాడు. ఇందతా జరుగుతున్నా లతకు మాత్రం చీమకుట్టినట్లయినా ఉండేది కాదు. పిల్లల్ని కనడముతోనే తన బాధ్యత తీరిపోయినట్లు ఉండేది లత తీరు. ఏ పనులపై కూడా శ్రద్ధ ఉండదు.

కమలమ్మ రెండవ కుమారుడు రవి. బాగా చదువుకున్నాడు కాని, దేవుని పిలుపు మేరకు దేవుని సేవ చేస్తుంటాడు. అంటే విద్యార్థుల పరిచర్యలో మంచి స్పీకర్. ఒక చర్చికి పాస్టర్ కూడా. రవి భార్య గీత. ఎంతో కష్టపడి పనిచేస్తుంది. తన భర్త చేసే సేవకు తన పనులు ఆటంకం కాకూడదని భర్తను ఎంతో బాగా చూసుకునేది. చకచకా పనులు చేసుకోవడం, పిల్లల్ని చూసుకోవడం తను వ్యక్తిగతంగా దేవునితో గడపడం, ప్రార్థించడం మాత్రం ఎప్పుడూ మానదు. చర్చిలో సండేస్కూల్ పనులు, గర్ల్స్ మినిస్ట్రీ పనులు, ఇంటి పనులు ఎంతో అలిసి పోయేది.

ఈవేళ, ఆవేళ కాకుండా ఎవరో ఒకరు ఇంటికి వచ్చేవారు. ఏమాత్రం విసుక్కోకుండా భోజనం తయారుచేసి మంచి ఆతిథ్యం ఇచ్చేది. ఇలా రవి పనులు అంటే ఇంటి పనులు, మినిస్ట్రీ పనులు (బైబిల్ స్టడీస్ ప్రిపరేషన్స్‌లో సాయపడడం, చర్చ్ మెసేజ్‌కు మంచి సలహాలు ఇస్తూ ప్రోత్సహించడం) పిల్లల బాధ్యతలు తనే చూసుకోవడం వలన రవికి ఎంతో హాయి అనిపించేది. ఎపుడూ ఫోన్స్, వాట్సప్‌లు చూసుకోవడం, మెసేజెస్ చేయడం వంటి పనులు మాత్రమే చూసుకొనేవాడు. ఈ విషయం గీతకు బాధ కలిగించేది. విద్యార్థి పరిచర్యలో గానీ, చర్చిలో గానీ తనకు ఏమాత్రం గౌరవం, గొప్పతనము తగ్గకుండా చూసుకొనేవాడు రవి. భార్యకు సహాయం చేయడం, ఇంటి పనులు చేయడం తనకు అగౌరవంగా ఊహించుకొనేవాడు. సెల్‌ఫోన్ పట్టుకొని తీరిగ్గా, హాయిగా తన భర్త చాటింగ్ చేస్తూ కూర్చుంటే గీత మాత్రం కష్టపడి పనిచేయడం ఆమె ఉద్దేశ్యం కాదు. తన భర్త చేసే దేవుని సేవకు ఇంటి పరిస్థితులు ఆటంకంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే అన్ని పనులు తనపై వేసుకొని సతమతమయ్యేది. ఈ విషయమై చాలాసార్లు ఇద్దరి మధ్య చిన్నచిన్న వాగ్వివాదాలు జరిగేవి. మనస్పర్థలు కలిగేవి. వారమంతా ఇలానే గడిపి ఆదివారం ముందురోజు ఇక తప్పదు రేపు బల్లారాధనలో పాలు పొందాలంటే మాట్లాడక తప్పదని సమాధాన పడేవారు.

రాజు లతల పరిస్థితి మరో రకంగా ఉండేది. పిల్లల్ని పట్టించుకోక తను అలసి నిద్రపోతే ఎంతో గొడవ చేసేది లత. తమ తల్లి చేసే గొడవకు, అరిచే అరుపులకు

పిల్లలిద్దరూ భయపడి తండ్రి దగ్గరికి వెళ్లి దాక్కునేవారు.

తన పిల్లల పరిస్థితి వారి భార్యలు, వారి పిల్లల పరిస్థితి గమనిస్తూ ప్రార్థిస్తున్న వారి తల్లి కమలమ్మ గారు వారిని సరిచేసే సమయం కోసం ఎదురు చూసేది.

ఆరోజు రానే వచ్చింది. పెద్దకుమారుడు రాజు వాళ్ళ పాప పుట్టినరోజు సందర్భముగా రెండు కుటుంబాలు కలసి సెలబ్రేట్ చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. కమలమ్మ రాజును పిలచి, బాబు ! నేను ఈరోజు ప్రార్థనలో వాక్యం తీసుకుంటాను. ఇంకెవర్నీ పిలవకే! వంట కూడా నేనే చేస్తాను. దానికొరకు కూడా ఎవరిని పిలవకు అంది. రాజు అనుమానంగానే ఓ.కే. మమ్మీ అన్నాడు.

ఇల్లంతా డెకరేషన్స్‌తో అందంగా ఉంది. రవి, రాజు పిల్లలు కలసి ఆడుకుంటున్నారు. వంట గదిలో నుండి వస్తున్న పాయసపు కమ్మనైన వాసన చూసి అన్నదమ్ములిద్దరూ ఖంగు తిన్నారు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. అమ్మ ఇలాంటి పాయసం చేసిందంటే గట్టి నిర్ణయమేదో తీసుకుంటుందని అర్థం చేసుకున్నారు. చిన్నతనము నుండి వారికిది అలవాటే. బర్త్‌డే ప్రోగ్రాం, భోజనాలు అయిన తర్వాత పిల్లలు నిద్రపోయాక కమలమ్మ తన కొడుకులనూ, కోడళ్ళనూ పిలచి హాల్లో కూర్చోమంది. కొడుకులిద్దరూ లోపల భయంగానే ఉన్నా బయటకు గంభీరంగానే వచ్చి కూర్చున్నారు. కోడళ్ళిద్దరూ ఒకరివైపు ఒకరు ప్రశ్నార్థకంగానే చూసుకున్నారు. తను ఎంతో ప్రేమగా చేసిన పాయసాన్ని నలుగురికి అందిస్తూ ఇలా మాట్లాడసాగింది.

మీనాన్న గారు గొప్ప క్రైస్తవ నాయకుడు అని నేను సాక్ష్యమివ్వగలను. తను ఎంతో తగ్గింపు స్వభావంతో ఉంటూ కూడా సంఘంలోనూ, సమాజంలోనూ మంచి నాయకుడుగా గుర్తింపబడ్డాడు. అన్నది కన్నీళ్ళు తుడుచుకుంటూ ప్రభుసన్నిధికేగిన తన భర్తను గుర్తు చేసుకొంది.

నన్ను ఎంతో ప్రేమించేవారు. సాయం చేసేవారు. కష్టాల్లో కన్నీళ్ళలో నేనున్నాను అని నాకు ధైర్యం చెప్పేవారు. మంచి ప్రసంగీకుడు. అందరిచేత భేష్ అనిపించుకున్నారు. అయినా ఆయనలో ఎక్కడా గర్వం లేదు. ఆత్మీయంగా చాలా బలహీనురాలినయిన నేను ఇలా విశ్వాసంలో బలపడ్డానంటే ఆయన నాపట్ల చూపిన శ్రద్ధ, ప్రోత్సాహము ఇద్దరమూ కష్టపడి పిల్లల్ని పెంచి పెద్దచేశాం. పిల్లల్ని భారంగా చూడకుండా బాధ్యతగా చూశాం. ఇంతవాళ్ళను చేశాం. కానీ మేము కోరుకొన్నది, దేవుడు ఆశించినది మీ కుటుంబాల్లో కన్పించడం లేదు. ఆ కొరత నన్నెంతగానో బాధిస్తున్నది. 'తగ్గింపు' అనే అంశముపై మాట్లాడటం, బోధించడం మీకు అలవాటు. పరిచర్యలో దానిపై బోధించే వారికన్న ఆ ప్రకారం జీవించే నాయకులు అవసరం. "అణుకువగా ఉండు తొణకవు" అన్నాడో భక్తుడు. మన జీవితాల్లో వినయం, సాత్వికము, ఉండాల్సిన స్థానములో అతిశయం, కఠినత్వము, సఫలతను అంచనా వేసి కొలిచే సాధనాలు ఉంటున్నాయి. మీరు చేసే విద్యార్థి పరిచర్య నాకు తెలియనిదికాదు. తప్పు చేస్తున్న భావన ఆ నలుగురిలో కల్గి తల వంచుకొని వింటున్నారు. రాజును ఉద్దేశించి మాట్లాడుతూ... తన ఇంటిని బాగుగా ఏలువాడై, సంపూర్ణ మాన్యత కల్గి పిల్లలను స్వాధీన పర్చుకోవాలని, ఇంటిని సరిగా ఏలనివాడు దేవుని సంఘాన్ని ఎలా నడిపించగలడు? అని నీవు చదువలేదా? భార్యని ప్రేమించాలి. కాదనను అమితమైన ప్రేమ చూపిస్తూ దేవుని కట్టుబాట్లు మరిచిపోతున్నావు. విద్యార్థి పరిచర్యలోనూ, సంఘంలోనూ నీ పిల్లలు ఎలా ఉన్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనికి మీరిద్దరూ కారణం కాదా ? చురుకుగా ఉండటం గొప్ప భాగ్యం, హెబ్రీ స్త్రీలు చాలా చురుకైన వారు అని నీవు చదువలేదా ? వినలేదా ? ఇంటిని, పిల్లలను, భర్తకు వదిలేసి పరిచర్య అంటూ ఇంటిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సమంజసమేనా ? అంది లత వైపు చూస్తూ... మీరు ఒక కుటుంబముగా మీ పిల్లలకు, తెరచిన గృహంగా విద్యార్థులకు మీరేమి నేర్పిస్తున్నారు ? అంది. రవీ ! క్రైస్తవ నాయకత్వములో తగ్గింపు స్వభావం చాలా గొప్పది. తగ్గించుకోవడం చేతగాని తనం కాదు. మత్తయి 23 : 12 ఒకడు తన్ను తగ్గించుకోవలసిన అవసరతను తెలియజేస్తూ వుంది. నాయకత్వం అంటే స్థాయి, స్థితి కాదు సేవ చేయడం అంది. యేసుక్రీస్తు పరిచారము చేయించుకోవడానికి రాలేదు. పరిచారం చేయడానికి వచ్చాడు. ఇవన్నీ తెలుసు, కానీ నిజజీవితంలో ఆచరించం. ఆచరణాత్మకమైన జీవితం ఎంతో అవసరం.

ఏ నాయకుడూ పరిపూర్ణుడు కాదు. పొరపాటు చేయకపోడు. నాయకునిలో సుగుణాలు బలహీనతలు,

రెండూ ఉంటాయి. అలా అని రాజీపడి పరిచర్యలో కొనసాగడం మంచిది కాదు. బలహీనతలు చూపించబడినపుడు ఒప్పుకొని సరి చేసుకోవడం గొప్ప లక్షణం. ఒప్పుకొంటే దేవుడు క్షమిస్తాడు. ప్రజలు కూడా ఆ నాయకత్వాన్ని ఒప్పుకుంటారు. నాయకుడు ఇష్టంగా కష్టపడి పనిచేస్తూ తనను వెంబడించే వారికి ఆదర్శంగా ఉండాలి. దీనత్వంతో కూడిన ఆధ్యాత్మిక నాయకుడు ఒక అధికారం క్రింద పని చేయడం ఎంతో అవసరం. ఎంత అధికారం ఉన్నప్పటికీ "నన్ను గద్దించే వారు ఉంటే నాకెంతో మేలు" అని దావీదు అంటున్నాడు. మనకు అప్పగించబడిన మందను కాయడం మన బాధ్యత. పెత్తనం చేయడానికి దేవుడు మనలను పిలువలేదు. I పేతురు 5:3 మీకు అప్పగించబడిన వారిపైన ప్రభువులైనట్టుండక, మందకు మాదిరులుగా ఉండుడి. యేసు ప్రభువు ఒక సమయంలో తన శిష్యుల పాదాలు కడిగి దీనత్వముతో చేసే నాయకత్వ మాదిరి కనపర్చాడు. యోహాను 13:15 నేను చేసినట్లు మీరు చేయండి అని చెబుతున్నాడు. మన దర్శనం, సహవాసం, దేవుని రాజ్య నిర్మాణం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలి. అలా ప్రార్థిద్దాం. నా పిల్లలు దీనత్వంతో కల్గిన నాయకత్వపు లక్షణాలు గలవారిగా ఉండాలని నా ఆశ... నా ప్రార్థన. అంది కమలమ్మ తన కన్నీళ్ళని పమిట చెంగుతో తుడుచుకుంటూ. వెంటనే ఆమె కొడుకులతో పాటు కోడళ్ళు కూడా లేచివచ్చి తమను క్షమించమని ఆమె చేతులు పట్టుకొన్నారు. ప్రార్థించి, సరిచేసే తల్లి మాకుండటం దేవుడు మాకిచ్చిన వరం అన్నారు. మీరు క్రీస్తుకు శిష్యులుగా ఉంటూ ఈ లోకంలో ఆయనకొరకు సేవచేసే నాయకులు కావాలి. అలాంటి వారే నిజమైన నాయకులు అంది వారిని ఆనందంగా, ఆప్యాయంగా కౌగిలించుకుంటూ.

– సహోదరి శ్యామలా కృపారావు

ఎ.జి. జోన్.

## వార్తలు

- శ్రీకాకుళం జిల్లాలో నేరడి వద్ద వంశధార నదిపై బ్యారేజీ నిర్మాణంపై ఒడిశా ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన పిటీషన్ ఉపసంహరించుకుంది.
- జూన్ నెల ఆరంభంతో కొత్త రేషన్ కార్డుల జారీకి పౌరసరఫరాలశాఖ తెలంగాణాలో శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ అకున్ సబర్వాల్ ఉత్తర్వులు జారీ చేశారు.
- కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో 70 శాతంపైగా పోస్టులు ఖాళీగా ఉండటంతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పనిభారం ఎక్కువగా ఉందని, త్వరలో ఖాళీలు భర్తీ చేయాలని విద్యావంతులు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

## ఆదరణ

**శ్రీ డి. ఆదినారాయణ** గారు (సహోదరి డా.డి. మెర్సీ సుజాత మోషే బాబు, యు.ఇ.యస్.ఐ.-టి.యస్ ఎడిటోరియల్ బోర్డు మెంబరు గారి తండ్రి గారు) తేది 1 మే 2019న ప్రభువు నందు నిద్రించినారు. వారి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించమనవి.

శ్రీమతి **జయలక్ష్మి యేసురత్నం** గారు (సహోదరి రూత్ వినయ్, యు.ఇ.యస్.ఐ.-టి.యస్ ఎడిటోరియల్ బోర్డు మెంబరు గారి తల్లి గారు) తేది 4 మే 2019న ప్రభువు సన్నిధి చేరారు. వారి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.



# మే 2019
# ప్రార్థనాంశాలు

"…. ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును, ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును." - యెషయా 30:19

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహెూ॥ జీవరత్నం
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఆదిలాబాద్ – సహెూ॥ లూథర్ కింగ్
కరీంనగర్ – సహెూ॥ శ్రీనివాస రావు
స్టాఫ్ – సహెూ॥, ఎన్. మోహన్, కరీంనగర్
సహెూ॥ బి. చంద్రం, ఆదిలాబాద్

**కరీంనగర్ :**

ఏప్రిల్ 5 న జరిగిన ఫెలోషిప్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి

నూతన కమిటీ, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ మరియు వారి భవిష్యత్తు కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం కొరకు, నూతన ఇబియస్ లు క్రమంగా మరియు అర్థవంతంగా కొనసాగునట్లు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహెూ॥ సునీల్ సుభాస్కర్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
నిజామాబాద్ – సహెూ॥ జి. మహేరాజ్
మెదక్ – సహెూ॥ నరేందర్
స్టాఫ్ – సహెూ॥ కె. రవి కుమార్, కామారెడ్డి
సహెూ॥ సి. హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**పఠాన్ చెరువు :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ మరియు ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ మరియు ఫ్యామిలీస్ ఆత్మీయ ఎదుగుదల కొరకు, ప్రభుత్వ పరీక్షలకు సిద్ధపడుచున్న సిస్టర్ ప్రమీల కొరకు, బ్రెయిన్ కు సంబంధించిన సమస్యతో బాధపడుచున్న బ్రదర్ రూబెన్ కొరకు, బ్రదర్ సుదర్శన్ తండ్రిగారి ఆరోగ్యం, తమ తండ్రి గారిని కోల్పోయిన బ్రదర్ రవి కుటుంబం కొరకు, అశోక్ నగర్‌లో బైబిల్ స్టడీ ప్రారంభించబడునట్లు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ –
సహెూ॥ బి. ఎన్. శ్రీనివాస రావు
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
హైదరాబాద్ – సహెూ॥ వై. సత్యవేలు
రంగారెడ్డి – సహెూ॥ శ్రీకాంత్
స్టాఫ్ – సహెూ॥ కె. గాబ్రీయేల్, హైదరాబాద్
సహెూ॥ జి. సందీప్, రంగారెడ్డి
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్
స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి. ఎలిజబెత్‌సొలోమోన్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి స్వప్న, హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహెూ॥ కృపారావు, రంగారెడ్డి
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి క్రాంతి, హైదరాబాద్
స్టాఫ్ కో–ఆర్డినేటర్ – సహెూ. రాజ్ కుమార్, హైదరాబాద్

**హెచ్.సి.యు :**

ఈ సంవత్సరం అంతటిలో పరిచర్య, స్టూడెంట్స్ స్టడీస్ మరియు గ్రాడ్యుయేట్ కుటుంబాల ఆరోగ్యం బట్టి దేవునికి స్తుతి చెల్లించండి.

స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్, రానున్న విద్యాసంవత్సరంలో మినిస్ట్రీ, రీసర్చ్ స్కాలర్స్ వర్క్, నూతన కమిటీ, గర్ల్స్ మినిస్ట్రీ, బైబిల్ స్టడీస్, అవుట్ రీచ్ కొరకు ప్రార్థించండి.

**అమీర్‌పేట్ :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, నూతన

స్టూడెంట్ కాంటాక్ట్స్, దేవుడు బిడ్డలను అనుగ్రహించిన కుటుంబాల కొరకు, స్టూడెంట్స్ క్రమంగా ఇస్తున్న కాంట్రిబ్యూషన్స్‌ను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ కొనసాగింపు కొరకు, గర్ల్స్ మినిస్ట్రీ, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం, అన్ రీచ్డ్ ఏరియాలు రీచ్ అగునట్లు, ఉద్యోగం కొరకు పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న వారి కొరకు, వెంగళరావు నగర్ మరియు ఎజి కాలనీలలోని కాలేజీలను రీచ్ అగునట్లు, నూతన కమిటీ కొరకు ప్రార్థించండి.

**ఎల్.బి నగర్ :**

ఈ విద్యాసంవత్సరంలో జరిగిన పరిచర్య అంతటిని బట్టి స్తుతించండి.

నూతన కమిటీ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు సెటిల్మెంట్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ దేవునిలో కొనసాగునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల మరియు వారి స్టడీస్, జరగనున్న ఎల్.టి. క్యాంప్ నిమిత్తం ప్రార్థించండి.

**దిల్‌షుక్‌నగర్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బాయ్స్ బైబిల్ స్టడీస్, క్రమంగా ఇస్తున కాంట్రిబ్యూషన్స్ బట్టి స్తుతించండి.

ఎల్.టి. క్యాంప్ కు సిద్ధపడుచున్న స్టూడెంట్స్ కొరకు, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న వారి కొరకు, వివాహం మరియు ఉద్యోగం కొరకు నిరీక్షిస్తున్న వారి కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్ :**

2018-2019 ఇయర్ ప్లాన్ అర్థవంతంగా కొనసాగినందుకు, ఈ సంవత్సరంలో దేవుడు ఇజియఫ్‌ను క్రమంగా జరిగించినందులకు, సహో. యాదగిరి వివాహంలో దేవుడు సహాయం చేసినందుకు స్తుతించండి.

ఎల్.టి. క్యాంప్‌కు కొందరు స్టూడెంట్స్‌ని పంపగలుగునట్లు, వికారాబాద్‌లో కరుణాకర్ అన్న నిర్మిస్తున్న నూతన గృహం కొరకు, సిస్టర్ పద్మజ వాళ్ల నాన్న గారి ఆరోగ్యం కుదుటపడుటకు మరియు తను పరిచర్యలో పాల్గొనునట్లు ప్రార్థిద్దాం.

**రామాంతపూర్ :**

ఈ అకడమిక్ ఇయర్ అంతా పరిచర్యలో దేవుని సమృద్ధికై, పాలిటెక్నిక్ స్టూడెంట్స్ పరీక్షలు మంచిగా రాసినందులకై, ఇయు మరియు ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

'అలెర్జిక్ ఆస్తమా'తో బాధపడుచున్న సిస్టర్ జయ కొరకు, సిస్టర్ లిడియా ఎంసెట్ ఎగ్జాం ద్వారా మంచి యూనివర్సిటీలో సీటు పొందునట్లు, పాలిటెక్నిక్ స్టూడెంట్స్ రిజల్ట్స్, సిస్టర్ కీర్తి వందన ఎమ్మెస్సీ మొదటి సంవత్సర పరీక్షల నిమిత్తం ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

ఏప్రిల్ 6,7 తేదీలలో జరిగిన డిస్ట్రిక్ట్ ప్రేయర్ కాన్ఫరెన్స్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అర్థవంతమైన క్వయిట్ టైమ్ ప్రార్థనా జీవితం కలిగి ఉండుటకు, దర్శనం కలిగి పనిచేయుటకు, నూతన కమిటీ కొరకు, బ్రదర్ రామకృష్ణ భవిష్యత్తు నిర్ణయములో దేవుని సహాయము కొరకు, ఎల్.టి. క్యాంప్ డెలిగేట్స్, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న వారి నిమిత్తం, జివిఎమ్సి విద్యార్థుల కొరకు ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్ :**

గ్రాడ్యుయేట్స్ క్రియేటివ్ బైబిల్ స్టడీస్ ప్రోగ్రాం, క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

ప్రేయర్ వాక్స్ కొరకు, కాలేజీలలో నూతన కాంటాక్ట్స్, లోకల్ హాస్టల్స్ కాంటాక్ట్స్ కొరకు, సిస్టర్ దీప్తి తండ్రి గారి ఆరోగ్యం కొరకు, సిస్టర్ సూసన్ తల్లిగారి ఆరోగ్యం మరియు బ్రదర్ బ్రహ్మం యొక్క ఆంటీ ఉదర సంబంధమైన కాన్సర్ నుండి స్వస్థత, సిస్టర్స్ సౌజన్య, పద్మ, సంధ్యల సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

బ్రదర్ పాల్ కుటుంబం, సిస్టర్ సంధ్య ఆరోగ్యం కొరకు స్తుతించండి.

పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న వారి కొరకు, హయత్ నగర్ బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్, అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు, బ్రదర్ కోటేశ్వరరావు గవర్నమెంట్ జాబ్, పిల్లల చదువు, తమ్ముడి రక్షణ కొరకు, సిస్టర్ రత్న కుటుంబం యొక్క రక్షణ, ఇజియఫ్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మోతీ నగర్ :**

ఇంటర్మీడియట్ ఫలితాలలో జయాన్ కు ఎంఇసి గ్రూప్ లో కాలేజీ ఫస్ట్ వచ్చినందులకు స్తుతించండి.

కమిటీలో స్టూడెంట్ మెంబర్స్ కొరకు, పరిచర్యలో

సింగిల్ గ్రాడ్యుయేట్ల చొరవ , దర్శనము కలిగిన విద్యార్థుల కొరకు, సిస్టర్ సౌజన్య, సిస్టర్ పద్మ, సిస్టర్ సంధ్య యొక్క సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**బోయిన్‌పల్లి జోన్ :**

నూతనముగా ప్రారంభించబడిన ఇబియస్, బిబియస్ కొరకు అవి క్రమంగా జరుగుతున్నందును బట్టి, స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో పాల్గొంటున్న దానిని బట్టి, తీరుతున్న ఆర్థిక అవసరాలు, జె.జె. నర్సింగ్ కళాశాలలో ప్రారంభించబడిన విద్యార్థినుల బైబిల్ స్టడీని బట్టి, నూతన పి.ఎ. సిస్టం కోసం, నల్సార్, ఐ.పి.ఇ నందున్న స్టూడెంట్స్ కాంటాక్ట్సును బట్టి దేవుని స్తుతించండి.

యం.పి.సి., ఇబియస్, బిబియస్, ప్రేయర్ సెల్స్ క్రమంగా, అర్థవంతంగా జరుగుటకు, మేడ్చల్, బాలికల వసతి గృహంలో బైబిల్ స్టడీ ప్రారంభించుటకు, మేడ్చల్, శామీర్‌పేటలో గ్రాడ్యేయేట్ కుటుంబాలు వచ్చునట్లు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –
నల్గొండ– సహో॥ రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో॥ విజయ్ కుమార్
స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్‌నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**సౌత్ తెలంగాణ**

**కోదాడ :**

నూతన విద్యాసంవత్సర పరిచర్య కోసం, ఇయు కమిటీ, సీనియర్ అడ్వైజర్, ఇయర్ ప్లాన్, ఔట్‌గోయింగ్ స్టూడెంట్స్ అయిన కోటేష్, జయపాల్ యొక్క భవిష్యత్తు, ఆత్మీయ ఎదుగుదల కోసం స్తుతించండి.

పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న రత్నాకర్, జోనాథన్ రాయ్, జాషువా, మాధురి కోసం, పరీక్షా ఫలితాలకై ఎదురు చూస్తున్న రవి, రాజేష్, శ్రీరాణి కోసం ప్రార్థించండి. నాయుడు బాబు, సుష్మ కుటుంబం, వారి ఆరోగ్యం కోసం ప్రార్థించండి. వెన్నునొప్పితో బాధపడుతున్న సహో. నాంచారయ్య కోసం ప్రార్థించండి.

## అత్యవసర ప్రార్థనా మనవి

సహోదరులు జ్ఞానరాజు గారు, సీనియర్ గ్రాడ్యుయేట్, హైదరాబాద్ తీవ్ర అస్వస్థతతో స్థానిక వైద్యశాలలో చికిత్స పొందుచున్నారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందుటకు ప్రార్థించ మనవి.

Continue...

నడచుకొనుటకు తీర్మానించుకోవడమే.

**5. దానియేలు ధైర్యశాలి :**

నూట ఇరవై రెండు మంది అధిపతులు, ప్రధానులు వారితో కలిసి వారి భార్యలు కుమారులు, కుమార్తెలు గుహ అడుగు భాగమునకు రాకముందే ఎముకలను సహితం పొడి చేయగల సింహముల సమూహము మధ్య "నా దేవుని దృష్టికి నిర్దోషిగా కనపడితిని" అని ధైర్యముగా దర్యావేషు రాజుతో పల్కడం దేవునిలో తనకున్న ధైర్యాన్ని తెలియజేస్తుంది. సింహాల నోళ్ళు మూయించగల దేవునికి దానియేలు బహు ప్రియుడు.

**6. తాను చేసే పని మీద ధ్యాస కలిగిన వ్యక్తి :**

దానియేలు నమ్మకస్థుడు, కలుషిత మనస్కుడు కాని అశ్రద్ధతో కూడినవాడు కానీ కాదు. అందువలనే దర్యావేషు దానియేలును రక్షించుటకు తన మనస్సును ధృఢము చేసుకొని అతనిని విడిపించుటకు తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. (దానియేలు 6:14) పనిపై శ్రద్ధ కలిగిన వారిపై యజమాని కనికరం చూపేటట్లు దేవుడు చేస్తాడు.

**7. దానియేలు దేవునికి బహుప్రియుడు**

అబ్రహామును దేవుడు నా స్నేహితుడంటాడు. మోషేను మిక్కిలి సాత్వికుడని, నా ఇల్లంతటిలో నమ్మకమైనవాడని అంటాడు. నా హృదయానుసారుడని దావీదును అంటాడు. నీవు నాకు బహుప్రియుడవని దానియేలును అంటాడు.

"ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను" అని యేసుక్రీస్తును గూర్చి తండ్రియైన దేవుడు అంటాడు.

మనలను కూడా దేవుడు ఆవిధంగా సంబోధించడానికి యిష్టపడతాడు. గీటురాయి పోలికలో మనం కూడా యిమిడి పోవడానికి తీర్మానించుకుందాం.

– సహో. ఎ.యస్. ఐజక్,
మహబూబ్‌నగర్.



# Student Testimony

My Name is Chidananda from Khammam pursuing B. Tech final year. I am from Hindu background. My father expired when I was in 7th class. My uncle & grand parents are taking care of me. I received Jesus Christ as my Saviour & Lord in 2014 when I was studying Diploma 1st Year. I came to know about Jesus Christ by my friend Laxman through personal evangelism. Before receiving Jesus Christ I have some questions in me and I didn't have peace in me. But by receiving Jesus I came to know who I am. Laxman introduced EU in Khammam I have grown in BBS. In my final year diploma, my parents knew that I am going to Church and, They warned me seriously. With the grace of God I secured 90% in diploma & got 40th rank in E-CET. After that I got B.Tech seat in Warangal. I started attending to BBS in Warangal. When I was in B.tech 3rd year my parents came to know that still I am going to Church and this time they warned me, beat me and shaved my head. They didn't allow me to write mid exams. But after one week God comforted me. God spoke to me through my Quiet time about persecutions before this incident. II Timothy 3:12 "Indeed, all who desire to live a godly life in Christ Jesus will be persecuted." also Philippians 1:30 "For it has been granted to you that for the sake of Christ you should not only believe in him but also suffer for his sake". In the Church also God spoke to me "You must break so that your family may know the Gospel", But after this incident I have grown more spiritually. Really I think this is the will of God. In November - 2018 I have prayed to God about my job and by December I got placed in internship at Amara Raj, Tirupathi. I am involving in EU & EGF at Tirupathi now. Please pray for my family's salvation, my stand in the Lord, my spirutual growth & me doing God's will.

- Chidananda,
Warangal.



# గొప్ప అద్భుతమైన గీటురాయి - దానియేలు దేవునికి బహుప్రియుడు

దానియేలు అనే పేరుకు అర్థం దేవుడే నా న్యాయాధిపతి. బైబిల్‌లోని విద్యావంతులై ఆశ్చర్యపరచే, అద్భుతమైన, ప్రభావితం చేసి ప్రోత్సాహించే జీవితాలలో దానియేలు జీవితం అత్యంత ప్రాముఖ్యమైనది. అతనికున్న అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసము, వెన్నుచూపని ధైర్యం, రాజీ పడని పరిశుద్ధత, ప్రశ్నించడానికి వీలులేని శీలం, దేవునిపై భక్తి, మారని నమ్మకత్వము మొదలుగునవి అన్నియు కలిసి శతాబ్ధాలుగా దానియేలు లక్షల కొలది ప్రజల హృదయాలలో 'నాయకుని'గా చేసాయి. లోక సంబంధమైన ప్రజల మధ్య విజయవంతమైన ఆత్మీయ జీవితాన్ని జీవించిన వ్యక్తి. అన్యదేశంలో దేవుని బిడ్డగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఎన్నో భయంకరమైన పరిస్థితులు, ప్రాణానికి ముప్పు కలిగించే సంఘటనలు, ప్రతికూలమైన స్థితులు, కఠినమైన నిబంధనల మధ్య ఉన్నా ఎంతో నిబ్బరంగా ప్రార్థన ఆయుధంగా కలిగిన వ్యక్తి.

**దానియేలులోని ఏడు ప్రాముఖ్యమైన గుణ లక్షణములు :**

**1. విశిష్టమైన వ్యక్తి (దానియేలు 1:4)**

- ఏ లోపము లేనివాడు
- సకల విద్యా ప్రవీణతయు, జ్ఞానమును కలిగినవాడు
- తత్వజ్ఞానము తెలిసిన వాడు

**2. కఠోరమైన క్రమశిక్షణ కలవాడు (దానియేలు 1:8)**

రాజు భుజించు భోజనమును, పానము చేయు ద్రాక్ష రసమును పుచ్చుకొని తన్ను అపవిత్ర పరచుకొన కూడదని తీర్మానించుకున్నాడు.

పరీక్షించు, పరీక్షకు గురిచేయు, భయపెట్టు పరిస్థితులలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా దానియేలును చూస్తాము. విగ్రహాలకు సమర్పించిన ఆహారము అది రాజభోజనమైనా దానిని తీసుకొని దేవుని అగౌరవ పరచకూడదని కఠినమైన తీర్మానం చేసుకున్నాడు. దేవునికి, దేవుని వాక్యానికి అప్పగించుకున్న వ్యక్తి మాత్రమే అలాంటి తీర్మానం చేసుకొని దానికి తన్ను తాను సమర్పించుకొనగలడు. యవ్వనస్థుడైన దానియేలు జీవితములో దేవుని వాక్యమే అతడు పరిశుద్ధంగా ఉండుటకు కారణం (కీర్తనలు 119:9)

**3. సభ్యత, సంస్కారము కల్గిన వ్యక్తి (దానియేలు 1:12)**

- అతడు జ్ఞానము కలగిన వాడు (2:14)
- పరిస్థితులను బట్టి సున్నితత్వం కలవాడు (2:16)
- దేవుని మహిమ పరచుటకు ఇష్టపడే వ్యక్తి (2:28)
- వినయము కలిగిన వ్యక్తి (2:30)
- తన స్నేహితులకు సహాయకారి (2:49)

**4. ప్రార్ధనాపరుడు, వాక్యాన్ని అభ్యసించేవాడు, అనుసరించేవాడు**

దానియేలు ప్రార్థనలో నాలుగు మెట్లు స్పష్టంగా కనిపిస్తాయి. అవి ఆరాధన, ఒప్పుకోలు, కృతజ్ఞత, అడుగుట.

దానియేలు (2:19-23) దేవుని జ్ఞానమును, బలమును బట్టి, కాలములను మార్చగల ఆయన సార్వభౌమాధికారమును బట్టి స్తుతిస్తాడు. 85 సంవత్సరాల వయస్సులో, దర్వావేషు పాలనలో యిశ్రాయేలు విడుదల గూర్చి యిర్మియా ప్రవచనములను జ్ఞప్తికి తెచ్చుకొని గోనె పట్ట కట్టుకొని, ధూళి తలపై వేసికొని ఉపవాసముండి మాకు సిగ్గే తగియున్నదని ఒప్పుకుంటున్నాడు. అననుకూల పరిస్థితులలో సహితం దానియేలు దేవుని స్తుతించడం మనం చూస్తాము. (దానియేలు 6:10) నీ ఘనతను బట్టియే నా ప్రార్థన వినుమని దేవుని ప్రాధేయపడడం దానియేలు జీవితంలో మనం గమనగించగలము. (దానియేలు 9:19)

యెరూషలేము సిధిలావస్థలో ఉండవలసిన సమయం పూర్తికావస్తున్నదని గ్రంథముల వలన గ్రహించానని దానియేలు (9:2)లో ప్రస్తావిస్తాడు. దానియేలు జీవితాన్ని పరీక్షించినప్పుడు బబులోను దేశంలో అన్యరాజుల మధ్య వర్ధిల్లడానికి కారణం వాక్యాన్ని ధ్యానించి, దాని చొప్పున

(Continue... 19 page)




– జీవితగాథ

# విలియం టిండేల్
## (1494 - 1536)

**బైబిల్ అనువాదకర్త**

"దేవుడు నాకు జీవించడానికి మరికొన్ని సంవత్సరాలు ఇస్తే, నాగలి పట్టుకొని దున్నే బాలునిలా నేను లేఖనములు పరిశోధించుటలో ఆ సమయాన్ని వినియోగిస్తాను"

16వ శతాబ్దములో మతోద్ధరణ (Reformation) సంఘములో మార్పులను తీసుకురావడమే కాకుండా దేవుని వాక్యములోని సత్యాలను వెలుగులోకి తీసుకువచ్చింది. లేఖనాలు ఆధారంగా యేసుక్రీస్తు ద్వారా దేవునితో సంబంధం ఏర్పరచుకొనుటకు ఆరంభించింది. మతోద్ధరణకు మత సంబంధంగా కాకుండా ఇతర కారణం పునరుజ్జీవము (Renaissance). మధ్యకాలములో జరిగిన ఉజ్జీవమును ఆధారముగా చేసికొని దానిని అర్థము చేసుకొనుట లేదా నేర్చుకొనుట. 1453 లో కాన్‌స్టాంటి నోపుల్ పట్టణం టర్కీ వారిచే పట్టబడినప్పుడు గ్రీకు, లాటిన్‌కు చెందిన పండితులు పశ్చిమానికి వలసపోయారు. వారు తమతో పాటు పురాతన గ్రంథాలను కూడా తీసుకువెళ్లారు. అనేకులు వీటిని నూతన దృక్పథంలో అధ్యయనం చేస్తూ మానవతా వాదులుగా పిలువబడ్డారు. మానవుని ఆత్మీయస్థితిని విశాలము చేస్తూ పురాతన సాంప్రదాయాల నుండి పునరుద్ధరించుట వీరి ముఖ్య ఉద్దేశము. ఈ ఉద్యమము ఇటలీ నుండి ఆరంభించబడి త్వరలోనే యూరప్ అంతటా వ్యాపించింది. హాలండ్ మరియు జర్మనీ దేశాలలో ఇది ఎక్కువగా క్రైస్తవ మతములో బైబిల్ ను అనువాదము చేయు దిశగా దారితీసింది. ఇంగ్లండ్ దేశంలో కూడా మత గ్రంథాల అధ్యయనం పట్ల ఆసక్తిని ఈ ఉద్యమం పెంపొందించింది. కేంబ్రిడ్జి మరియు ఇతర స్థలాలలో అనేక కళాశాలలు స్థాపించబడినాయి. వాటిలో గ్రీకు మరియు లాటిన్ భాషలలో బోధించుట ఆరంభించారు.

**బైబిల్ తొలి అనువాదాలు :**

రోటర్‌డాం (Rotterdam)కు చెందిన ఇరాస్మాస్ (Erasmus) (1469 –1536) క్రైస్తవ మానవతా వాదులలో ప్రసిద్ధుడు. ఇతడు కేంబ్రిడ్జిలో కొంతకాలం వేదాంత అధ్యాపకునిగా గ్రీకుభాషను బోధించాడు. 1516వ సంవత్సరంలో గ్రీకులో క్రొత్త నిబంధన గ్రంథాన్ని ప్రచురించాడు. ఆ తరువాత మార్టిన్ లూథర్ ఈ గ్రంథం ఆధారముగా జర్మనీ భాషలోనికి క్రొత్త నిబంధనను అనువాదము చేశాడు.

8వ శతాబ్దములో బైబిలులోని వివిధ గ్రంథాలు వేరువేరుగా ఉండేవి. 1382 –1388 మధ్యలో విక్లిఫ్ బైబిల్‌ను పూర్తిగా లాటిన్ నుండి ఇంగ్లీషు లోనికి అనువాదము చేశాడు. హీబ్రు మరియు గ్రీకు లిపిని ఉపయోగించిన గ్రంథాలను ఆధారము చేసికొని అనువాదము చేయుటను విలియం టిండేల్ తన జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాడు.

**లేఖనాల పరిశోధన :**

టిండేల్ 1494 ప్రాంతములో గ్లాసెస్టర్ షైర్‌లో జన్మించాడు. అతడు తన చిన్ననాటి నుండి లేఖనాలను పఠించుటలో ఆసక్తి చూపేవాడు. 1515 లో కేంబ్రిడ్జి నందు ఎం.ఎ డిగ్రీని పొందాడు. ఆ దినాలలో కేంబ్రిడ్జి యూనివర్సిటీ "లూథరనిజం" తో ప్రభావితం చేయబడిందని చెప్పవచ్చును. అక్కడ "వైట్ హౌస్ ఇన్" అను గ్రూప్‌లో కొందరు కలుసుకొని జర్మనీ దేశపు మతోద్ధారకుడు మార్టిన్ లూథర్ చేసిన పనులను చర్చించుకునేవారు. 1520 లో ఈ గ్రూప్ యొక్క చర్యలను మతాధికారులు ఖండించి లూథర్ గ్రంథాలలో ముఖ్యమైన వాటిని కాల్చివేశారు.

1521 లో టిండేల్ 'బాత్' అను ప్రదేశానికి సమీపంలో నివసిస్తున్న సర్. జాన్ వాల్ష్ యొక్క ఇద్దరు కుమారులకు అధ్యాపకునిగా మరియు లిటిల్ సాడ్బరీ కి మతగురువుగా నియమింపబడ్డాడు. అక్కడ అతడు తన బోధనా బాధ్యతలను నిర్వహిస్తూనే మిగిలిన సమయము అనువాదము చేయుటకు, ప్రసంగించుటకు ఉపయోగించేవాడు. అతడు 'విశ్వాసము వలననే నీతిమంతునిగా తీర్చబడుట' అను అంశాన్ని బోధిస్తూ అక్కడి వారిచే తిరుగుబాటును ఎదుర్కొన్నాడు. మతపెద్దలు దేవదూషణ నేరం పై అతనిని తీవ్రంగా మందలించారు. 'దేవుని నిబంధన లేకున్నా మాకు పోప్ చాలు' అని ఒక మతాధికారి ప్రకటించినపుడు, టిండేల్ "నేను పోప్‌ను అతని చట్టాలను వ్యతిరేకిస్తున్నాను. దేవుడు నన్ను జీవింప జేసిన యెడల, నేను చిన్న బాలుని వలె లేఖనాలను పరిశోధిస్తాను", అని ధైర్యంగా బదులిచ్చాడు.

టిండేల్ బైబిల్‌ను మరల క్రొత్తగా తర్జుమా చేయాలని ఆ తర్జుమాని మూలభాష ఆధారముగా సవరణ చేయుట అవసరమని తలంచాడు. లండన్‌కు చెందిన బిషప్ 'టన్‌స్టాల్' తనను సమర్ధించి సహాయము చేస్తాడనే తలంపుతో

అక్కడికి వెళ్ళినప్పటికీ ఆ బిషప్ నుండి ఎటువంటి ప్రోత్సాహాన్ని పొందలేకపోయాడు. కాని 'హంఫ్రీ మాన్ మౌత్' అనే క్రైస్తవ వ్యాపారి టిండేల్‌ను బలపరచి, 6 నెలలు తన గృహములో ఉంచుకున్నాడు. **జర్మనీ దేశానికి ప్రయాణం :**

బైబిల్‌ను తర్జుమా చేయడానికి ఇంగ్లాండ్ సురక్షితమైన ప్రదేశము కాదని తలంచిన టిండేల్ జర్మనీ దేశానికి ప్రయాణమయ్యాడు. ఆ తరువాత అతడు తన స్వస్థలానికి ఎన్నడూ తిరిగి రాలేదు. అతడు మొదటగా 'విటెన్ బర్గ్'కు వెళ్లి బహుశా మార్టిన్ లూథర్‌ను కలుసుకొని తన నూతన నిబంధన యొక్క తర్జుమాను ముగించాడు. అతడు తన సెక్రటరీ అయిన విలియం రాయ్ యొక్క సహాయంతో వారు రాసిన ప్రతులను 'కొలాన్' అను ప్రాంతమునకు వెళ్లి అక్కడ రహస్యముగా ముద్రించి, సెనేట్ కు తెలియజేసారు.

గ్రంథ ప్రతులను ముద్రించకుండా బహిష్కరించాలని ఒక ఆజ్ఞ జారీ చేయబడినప్పటికీ టిండేల్ అప్పటికే తాను ముద్రించిన ప్రతులను భద్రము చేయగలిగాడు. అతడు లూథర్ పట్టణమైన హెూమ్స్‌కు పారిపోయి 1552వ సంవత్సరానికి తన పనిని ముగించాడు. ఆ తరువాతి సంవత్సరం ఇంగ్లీషులో అనువదించిన క్రొత్త నిబంధన యొక్క ప్రతులు లండన్ లోని మాన్ మౌత్ లోని టిండేల్ స్నేహితుల ద్వారా పట్టణాలకు, విశ్వవిద్యాలయాలకు చేర్చబడ్డాయి.

**ఇంగ్లండులో క్రొత్త నిబంధన ప్రతుల విక్రయం:**

ఇంగ్లండుకు ప్రతులు రాగానే అన్నిరకాల ప్రజలు, సామాన్యులు వాటిని ఆతురతగా చదువనారంభించారు. వారు రాత్రి సమయమంతా చదువుతూ లేదా వేరొకరు చదువుచుండగా వినుచూ గడిపేవారు. ఒక్కో పుస్తకానికి 5 డి.ఎం.వి చొప్పున వెల చెల్లించి వాటిని తీసుకున్నారు. వెల చెల్లించలేని వారు సామాగ్రిని ఇచ్చి వాటిని సంపాదించుకున్నారు. అనేక వేల ప్రతులు ప్రచురింపబడినను రెండు మాత్రమే చివరకు మిగిలాయి. మతాధికారులకు ఈ పుస్తక విక్రయం ఆగ్రహం తెప్పించింది. 'దేవదూషణ'తో కూడిన ఇటువంటి పుస్తకాలు ఆపివేయవలసినదిగా ఆజ్ఞాపించారు. కొన్ని రోజుల తరువాత వారికి లభించిన ప్రతులను అందరూ చూచుచుండగా కాల్చివేశారు. కాని ఆర్థికముగా చాలా సొమ్ము టిండేల్‌కు అందుటచే అతడు మరల క్రొత్తగా పునఃపరిశీలించిన ప్రతులను ముద్రించాడు. టిండేల్ యొక్క అనువాదములో 3,000 వరకు తప్పులు ఉన్నట్టుగా బిషప్ టన్ స్టాల్ ప్రకటించినప్పటికీ, అది చాలా ఖచ్చితమైన తర్జుమాగా బైబిల్ పండితులచే పరిగణించబడింది. కెజెవి (ఆథరైజ్డ్ వర్షన్) క్రొత్త నిబంధన గ్రంథంలో 90% మరియు ఆర్.యస్.వి లోని 75% టిండేల్ రాసిన తర్జుమానే కొనసాగించబడింది.

**వ్రాతప్రతిని పోగొట్టుకొనుట:**

పాతనిబంధనను తర్జుమా చేయాలనే తలంపుతో టిండేల్ తనకున్న హీబ్రూ భాష పరిజ్ఞానాన్ని వృద్ధి చేసుకున్నాడు. 1529 సంవత్సరానికి అతడు మొదటి 5 గ్రంథాలను అనువదించాడు. కాని హామ్ బర్గ్ అనే స్థలానికి నౌక లో వెళ్ళుచుండగా జరిగిన ఓడ ప్రమాదంలో ఆ వ్రాతప్రతులను పోగొట్టుకున్నాడు. రెండవసారి, తన స్నేహితుడైన 'మైల్స్ కవర్ డేల్' సహాయముచే వాటిని తిరిగి రాశాడు. 1530లో ఇంగ్లాండ్ చేరేనాటికి 2వ దిన వృత్తాంతముల వరకు అనువాదాన్ని పూర్తి చేశాడు.

కార్డినల్ ఒల్సీ మరియు అతని అనుచరులు ప్రొటెస్టంట్లకు చెందిన ప్రతి పుస్తకాన్ని నాశనం చేయసాగారు. వారు మరియు ఇంగ్లాండు రాజు యొక్క అనుచరులు టిండేల్ కొరకు అన్వేషించారు. కాని వారు అతనిని కనుగొనలేకపోయారు. ఆ కాలంలో అనేక మంది మాట సంస్కర్తలు సజీవ దహనం చేయబడ్డారు.

**టిండేల్ చివరిదినాలు :**

టిండేల్ చివరగా ఆంట్ వెప్ (Antwep) అనే స్థలానికి 1535వ సంవత్సరంలో వెళ్ళాడు. ఇంగ్లీషు వాడైన హెన్రీ ఫిలిప్స్ అనే వ్యక్తి వద్దకు సహాయముకై వెళ్ళాడు. కాని అతను బయటకు లూథర్ అనుచరునిగా చెప్పుకునే ఒక గూఢాచారి. అతడు టిండేల్ ఉన్న స్థలాన్ని కనుగొని అతని వివరాలు అప్పటి చక్రవర్తి ఛార్లెస్ యొక్క అధికారులకు తెలియజేసాడు. వారు టిండేల్‌ను అరెస్ట్ చేసి 16 నెలలు బ్రెసెల్స్ సమీపంలో కాజిల్ విల్ వోర్ద్ (castle vilvode) అనే స్థలంలో నిర్బంధించారు. అతనిపై అనేక నేరారోపణలు తయారుచేశారు. అక్కడ వున్న సమయంలో టిండేల్ తనకు వేడి కలిగించే దుస్తులు, రాత్రి చదువుకొనుటకు దీపము మరియు హీబ్రూ వ్యాకరణ పుస్తకము, హీబ్రూ నిఘంటువు కలిగి ఉండుటకు అనుమతిని ఇమ్మని అక్కడి గవర్నర్‌కు విన్నవించాడు.

టిండేల్‌పై దేవదూషణ నేరము ఆరోపించబడినది. దానిని ఒప్పుకొనవలసినదిగా అధికారులు 2 నెలలు గడువిచ్చారు. అక్టోబర్ 1536లో టిండేల్ ను ఒక నేలమాళిగ లోనికి తీసుకెళ్ళి ఊపిరి ఆడకుండా చేసి చంపారు. తరువాత అతని శరీరాన్ని దహించివేశారు. టిండేల్ చివరి మాటలు ఏవనగా – 'దేవా, ఇంగ్లండు రాజు యొక్క కన్నులు తెరువుము!'. తన మరణానికి పది సంవత్సరాల ముందు తాను రచించిన ప్రతులను లండన్ నగరంలో అగ్నికి ఆహుతి చేయబడుచుండగా టిండేల్ ఈ విధంగా పలికాడు – "క్రొత్త నిబంధనను కాల్చివేయుట వలన వారు నేను ఊహించిన దానికన్నా ఎక్కువ చేయలేకపోయారు. నన్ను కూడా సజీవంగా దహనం చేసినా ఏమీ చేయలేరు. అది దేవుని చిత్తమైతే అలాగుననే జరుగును. క్రొత్త నిబంధన తర్జుమా చేయుట ద్వారా నా కర్తవ్యాన్ని నేను నెరవేర్చాను".

టిండేల్ బైబిల్ కవర్డేల్ చే 1535 లో పూర్తి చేయబడి ముద్రించబడింది. ఇంగ్లండ్ రాజు ప్రతి చర్చిలోని సామాన్యులకు బైబిల్ చదివే వీలు కల్పించాలని ఆదేశించాడు. టిండేల్ యొక్క బైబిల్ తర్జుమా ద్వారా మతోద్ధరణ సిద్ధాంతము ఇంగ్లండ్ లో వ్యాపింపజేయుటకు ద్వారము తెరువబడింది.

(పై వ్యాసము జెఫరీ హాంక్స్ రచించిన '70 గ్రేట్ క్రిస్టియన్స్ – చేంజింగ్ ద వరల్డ్' అను పుస్తకము మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)

– సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.




# పరిశుద్ధ గ్రంథము నందు

## - వ్యక్తిగత బైబిల్ పఠనము

- పి.బి.యస్

గత సంచిక తరువాత....

బైబిల్‌లోని ఒక పాఠ్యభాగాన్ని పరిశీలించిన తరువాత ఆ భాగాన్ని సరిగా అర్థం చేసుకొని వివరణ ఏ విధంగా ఇవ్వాలో ఈ సంచికలో తెలుసుకుందాము.

పాఠ్యభాగాన్ని అర్థం చేసుకోవడానికి ఆ భాగం యొక్క యదార్థ సందర్భం చాలా ముఖ్యం. గ్రంథకర్త ఆ పుస్తకాన్ని రాసిన సందర్భంలో మనము లేము. కాబట్టి ఆ పాఠ్యభాగ సందర్భంలోనికి వెళ్ళి దాని భావాన్ని అర్థం చేసుకోవాలి అలా కాకపోతే దేవుని వాక్యాన్ని తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉంది.

మొదటిగా పాఠ్యభాగం యొక్క చారిత్రక సందర్భాన్ని తెలుసుకోవాలి. Bible comes to us as history ఈ పాఠ్యభాగం యొక్క రచయిత ఎవరు ? ఎవరి కొరకు మొదట ఈ పుస్తకం వ్రాయబడినది ? ఆ పాఠకుల గురించి ఏమి తెలుసుకోగలం ? ఇది వ్రాయబడిన సందర్భంలో ఏమి జరిగింది ? ఎందుకొరకు ఇది వ్రాయబడింది ? మొదలగు ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలి. దీనిలో భాగంగా ఆ ప్రజలు నివసించినప్పటి వారి దేశ చరిత్ర, రాజకీయ పరిస్థితులు, ఆచార సంప్రదాయాలు, మతాచారాలు, సంస్కృతి, వారు నివసించిన భౌగోళిక పరిస్థితులు, మాట్లాడిన భాష, ఆహారపు అలవాట్లు మొదలగు వాటి ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి.

రెండవదిగా పాఠ్యభాగం రచించబడిన సాహిత్యశైలి చాలా ముఖ్యం. Bible comes to us as literature దీనితో పాటు మనం ధ్యానించే పాఠ్యభాగానికి ముందు పాఠ్యభాగానికి దాని తరువాత పాఠ్యభాగానికి ఏమైన సంబంధం ఉందేమో చూడాలి. ఈ వాక్యభాగం మనం ధ్యానిస్తున్న పుస్తకం అంతటిలో తరువాత బైబిల్ అంతటిలో ఎలా అమర్చబడిందో గమనించి అర్థాన్ని గ్రహించాలి.

## అర్థ వివరణ (Interpretation)

గత సంచికలో మార్కు 4:35-41 పరిశీలనను (Observation) చూసాము. ఇప్పుడు పరిశీలన ద్వారా గమనించిన విషయాలను సరిగా అర్థం చేసుకొని, పై అంశాలను దృష్టిలో పెట్టుకొని ఖచ్చితమైన వివరణను (Interpretation) ఏవిధంగా ఇవ్వాలో తెలుసుకుందాము.

**మార్కు 4:35-41 వివరణ :** (Interpretation)

యేసు ఆ రోజు సమాజ మందిరములో ఊచ చేయిగల వానిని స్వస్థపరచుటకు, పరిసయ్యుల వ్యతిరేకతను ఎదుర్కొని శిష్యులతో కలిసి సముద్రము దగ్గరకు ఆయన చేయుచున్న గొప్ప కార్యములను విని అనేక పట్టణముల నుండి గుంపులు గుంపులుగా వచ్చిన అనేక మందిని స్వస్థపరచి, అపవిత్రాత్మల నుండి విడిపించారు. తన కిష్టమైన 12 మందిని పిలిచి శిష్యులుగా ఎన్నుకొన్నారు. గుంపులుగా వచ్చిన జనులను బట్టి ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేయడానికి కూడా ఆయనకు వీలు కాలేదు. శాస్త్రులు పరిసయులతోపాటు తన స్వంత కుటుంబం నుండి కూడా విమర్శలను, వ్యతిరేకతను ఎదుర్కొని, తిరిగి సముద్రతీరానికి వెళ్ళి బహుజనులు కూడి రాగా, వారికి వినుటకు శక్తి కలిగిన కొలది సాయంత్రం వరకు వాక్యాన్ని బోధించారు. ఊపిరి సలుపని దిన పరిచర్యతో యేసు ప్రభువు తీవ్రంగా అలసిపోయినప్పటికీ అవతలి దరికి వెళదాము అని శిష్యులతో అన్నారు.

శిష్యులు కూడా ఆయన మాటకు విధేయత చూపి, జనులందరిని పంపివేసి ఉన్నపాటునే ప్రయాణానికి ఏమి సిద్ధపరచుకొనకుండా ఆయనను చిన్నదోనెలో ఎక్కించుకొని ప్రయాణం ప్రారంభించారు. అవతలి ఒడ్డున ఉన్న దెకపొలికి ఎందుకు వెళుతున్నారో అన్యుల ప్రాంతమైన అక్కడ ప్రభువుకున్న పనిఏమిటో వారికి తెలియదు. ఎందుకంటే ఏసు ప్రభువు కాలంలో మతనిష్టకల యూదులు

దెకపొలి లోని ప్రజల గ్రీకు సాంప్రదాయాలను వారి విలువలను వ్యతిరేకించేవారు. ధర్మశాస్త్రాన్ని తు.చ తప్పక పాటించే యూదుల ఆ దేశ ప్రజల అలవాట్లు (ప్రత్యేకంగా మార్కు 5:11 లోని పందుల పెంపకం) అసహ్యం, అపవిత్రం, అభ్యంతరకరం శిష్యుల మనస్సులో ఎన్నో సందేహాలు, ప్రశ్నలు తలెత్తుతున్నా ప్రభువు యొక్క ఉద్దేశ్యం ఏమిటో తెలియకున్నా ఆయన చెప్పినట్లు ఏమీ ప్రశ్నించకుండానే విధేయత చూపించి ప్రయాణాన్ని ప్రారంభించారు. మరికొంత మంది వేరే దోనెలలో వారిని వెంబడించారు. దినమంత పరిచర్యలో ప్రజలను స్వస్థపరచి, అపవిత్రాత్మల నుండి విడిపించి, వారికి ఎంతో వివరంగా వాక్యాన్ని బోధించి ఆహారాన్ని కూడా తీసుకుని ప్రభువు ఆహ్లాదకరంగా ఉన్న ఆ సాయంత్రం వేళ సముద్రపు చల్లగాలికి, దోనె నీటి మీద మెల్లగా వెళుతుండగా పడవ వెనుక భాగాన దిండు మీద తలపెట్టుకొని నిద్రపోయారు.

గలిలయ 13 మైళ్ళు పొడవు, 8 మైళ్ళ వెడల్పు కలిగిన మంచి నీటి సరస్సు. ప్రపంచంలోని అన్ని మంచినీటి సరస్సుల కన్న సముద్రపు మట్టానికి దిగువున (693 అడుగులు) ఉన్న సరస్సు. దీనిని కెన్నెసెరెతు అని కూడా పిలుస్తారు. దీని భౌగోళిక స్వరూపాన్ని బట్టి ఆకస్మిక తుఫానులు సర్వసాదారణం. తుఫాను సమయంలో దీని అలలు 12 అడుగుల ఎత్తు వరకు లేచి కొన్నిసార్లు దోనెలను ముంచివేస్తాయి.

ఒక్కసారిగా చీకటి కమ్ముకొని, ఉరుములు మెరుపులతో పెద్దతుఫాను చెలరేగింది. పెద్ద పెద్ద అలలు యేసు శిష్యులతో ప్రయాణిస్తున్న చిన్న దోనె మీద పడగా అది మొత్తం నీటితో నిండిపోయింది. శిష్యులు ప్రాణభయంతో భీతిల్లిపోయారు. అలసిపోయిన ప్రభువు అంత పెద్ద తుఫానులో కూడా అవేమి తెలియనంతగా నిద్రపోతూ ఉండటంతో వారికి ఒక ప్రక్క తుఫాను వారి జీవితాలను ఏమి చేస్తుందో, వారి ప్రాణాలేమై పోతాయోనన్న భయం మరొక ప్రక్క ఆదమరచి ఏమీ పట్టనట్లు నిద్రపోతున్న ప్రభువు పట్ల కోపం, బాధ కలసిన భావాలతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని "మేము" నశించిపోతున్నాము "నీకేమి" బాధలేదా అని ప్రభువును నిద్రలేపారు. ఒకవేళ దోనె నీటిలో పూర్తిగా మునిగిపోతే గనుకు ప్రభువు నిద్రిస్తున్న వెనుకభాగమే మొదట మునుగుతుంది. ఆయనే మొదల మునిగిపోవాలి. జాలరులైన శిష్యులకే సముద్రములో హఠాత్తుగా వచ్చే తుఫానులను ఎదుర్కొనే అనుభవముంది అయినా వాళ్ళు ఆ పెద్ద తుఫానుని ఎదుర్కొనలేక ప్రభువునే ఆరోపించారు. వాళ్లు ప్రభువుని నిద్రలేపటం ద్వారా ఎటువంటి సాయం ఆశించారో తెలియదు కాని వారు ఆశించిన దానికి, వారి ఊహలకు భిన్నంగా యేసు స్పందించారు. ఆయన లేచి గాలిని గద్దించి, సముద్రమును ఊరకుండుమని చెప్పగా గాలి మిక్కిలి నెమ్మదిగా మారింది. అప్పటి వరకు ఉరుములు మెరుపులు, పెద్ద అలలతో అల్లకల్లోలంగా ఉన్న సముద్రాన్ని హఠాత్తుగా, నిశ్శబ్ధంగా ప్రశాంతంగా యేసు మార్చివేశారు. శిష్యుల ముందు ఆయన సృష్టి మీద తనకున్న శక్తిని అధికారాన్ని చూపించారు. ఈ సంఘటన ద్వారా ప్రభువు సృష్టికర్త మరియు సర్వ సృష్టి మీద ఆయనకు అధికారమున్నదని తెలియజేసారు. అవును! ఆయన సార్వభౌమాధికారి.

అయితే ప్రభువు ఆ పెద్ద తుఫానులో నేనున్నాను భయపడకండి అని వారికి భరోసాయిచ్చి ధైర్యపరచలేదు. కాని మీరెందుకు భయపడుచున్నారు మీరింకా ఎందుకు నన్ను నమ్మడం లేదు అని వారిని గద్దించారు. ఎందుకంటే అప్పటికే శిష్యులు ప్రభువు చేసిన అనేక అద్భుతకార్యాలను నానా విధరోగముల నుండి మనుష్యులను స్వస్థపరచడం, అపవిత్రాత్మల నుండి జనులను విడిపించడం అధికారంలో బోధించడం మొదలగు వాటిని స్వయంగా చూసారు. కానీ ప్రభువు ఎవరో అన్నది పూర్తిగా తెలుసుకోలేకపోయారు. ప్రభువు సహాయం చేయాలని శిష్యులు కోరుకున్నారు. కాని ప్రభువు ఆయన యందు వారు విశ్వాసముంచాలని ఆశించారు. ఆయన గద్దింపునకు వారు మిక్కిలి భయపడ్డారు. ఈ భయం సముద్రంలో రేగిన తుఫాను వలన వచ్చిన భయం కాదు గాని తుఫానును మాటతో గద్దించి నిమ్మళం చేసిన వ్యక్తిని చూచినప్పుడు ఆయన ఎవరో అన్న భయం. ఒకవేళ ఆయన ఎవరో అన్నది వారు వ్యక్తిగతంగా ముందే గ్రహించి ఉంటే ప్రభువే సూచించిన ప్రయాణంలో ఆయన తమతో ఉండడాన్ని బట్టి ధైర్యంగా తుఫానుని ఎదుర్కొనేవారు.

(సశేషం....)

– సహోదరి మాధవి సుధీర్ కుమార్
యు.ఇ.యస్.ఐ. స్టాఫ్, హైదరాబాద్.

# మదర్స్ డే




మే నెల, రెండవ వారం వచ్చేసింది
హ్యాపీ మదర్స్ డే అంటూ టి.వి లు హోరెత్తుతున్నాయి
అమ్మను విష్ చేశావా అంటూ ఒకరికొకరు గుర్తుచేసుకుంటున్నారు
వాట్సాప్ లో డి. పి లు మార్చేశారు
తమ ప్రేమనంతా రంగరించి స్టేటస్ లో పెట్టేశారు

తల్లిదండ్రుల పట్ల వాగ్దానంతో కూడిన దేవుని ఆజ్ఞను గమనించావా?
"నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో
నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు
నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము"
"నీ తల్లి బోధను, ఉపదేశమును త్రోసివేయకుము"
ఎందుకంటే "జ్ఞానము కలిగి ఆమె నోరు తెరచును
కృపగల ఉపదేశము ఆమె బోధించును"
లెమూయేలు నకు దేవోక్తినిచ్చినది తల్లి కాదా !

తల్లికి దేవుడిచ్చిన ప్రముఖ్యత చూశావా?
తల్లిని నిర్లక్ష్యం చేసేవారిలో నీవున్నావా?
"తల్లిని దీవించని తరము కలదు
తల్లికి దుఃఖము పుట్టించువాడు బుద్ధి లేని కుమారుడు
తల్లిని తిరస్కరించువాడు బుద్ధిహీనుడు
తల్లిని దూషించువాని దీపము కారు చీకటిలో ఆరిపోవును"

ఏం చేద్దాం మరి? ఎలా గౌరవిద్దాం అమ్మను?
" నిన్ను కన్న తల్లిని ఆనందపరచవలెను
నీ తల్లి ముదిమియందు ఆమెను నిర్లక్ష్యము చేయకుము"
సిలువపై రక్తమోడుతున్న స్థితి లో కూడా ప్రభుక్రీస్తు
'అమ్మా, ఇదిగో నీ కుమారుడు' అంటూ
తాను ప్రేమించిన శిష్యునికి ఆమెను అప్పగించాడు కదా!

ఈ మదర్స్ డే కి విషెస్ తో పాటుగా
అమ్మ గుండె లోతుల్లోని ప్రేమను అర్థం చేసుకుని అభినందిద్దామా
అమ్మ చేసిన త్యాగాలను గుర్తించి
నీ ఉనికికి కారణమైన ఆమెను ఆనందపరుద్దామా
నీ కోసం అనుదినం తపించే అమ్మను ప్రభుని కాపుదలకు అప్పగిద్దామా!

(నిర్గమ 20:12, సామెతలు 1:8, 6:20, 10:1, 15:20, 20:20, 23:22, 23:25, 30:11, 31:1, 31:26 యోహాను 19:26)

డా. డి. మెర్సీ సుజాత, ఓయు జోన్




PUBG also known as Player Unknown's Battle Grounds -

ఈ మధ్యకాలంలో కేజీ నుండి పీజీ దాక ఏ స్టూడెంట్‌ను కదిలించినా, ఎవరి సెల్‌లో చూసినా కనిపించే లేటెస్ట్ మొబైల్ గేమ్. ఈ గేమ్ 2017 December లో విడుదల అయితే, అనతికాలంలోనే ఎంతో క్రేజ్‌ని సంపాదించుకుంది. ఈ గేమ్‌కి ఎంత క్రేజ్ ఉందంటే, గూగుల్ ప్రకటించిన "Best Of 2018" గేమ్ లిస్టులో పబ్జి మొట్టమొదటి స్థానంలో నిలిచింది. అంటే 2018 సంవత్సరంలో ఎక్కువమంది డౌన్‌లోడ్ చేసుకున్న గేమ్ పబ్జి. అంతమాత్రమే కాదు, 2018 December లెక్కల ప్రకారం, ఇందులో register అయిన మొత్తం users సంఖ్య 20 కోట్లు మరియు ప్రతిరోజు ఈ గేమ్ ఆడేవారు 3 కోట్ల పైమాటే. ఇప్పటివరకు ఒకేసారి అత్యధికమంది onlineలో ఆడిన గేమ్ PUBG, ఇలాంటివి PUBG పేరిట 7 Guinness World Records కూడా ఉన్నాయండోయ్. అన్నిటికంటే విచిత్రమయిన విషయం ఏంటంటే, pubg గేమ్ పేరిట అనేకదేశాలలో టోర్నమెంట్లు కూడా జరుగుతాయి. మనIndiaలో కూడా ప్రతిరోజు ఏదో ఒకచోట ఇలాంటి టోర్నమెంట్స్ జరుగుతూ ఉంటాయి.

ఈగేమ్‌కున్న క్రేజ్, హైప్ అటుంచితే, కొన్నినెలల క్రితం గుజరాత్ ప్రభుత్వం PUBGని బ్యాన్ చేసారు, ఏప్రిల్ మాసంలో, నేపాల్ ప్రభుత్వం కూడా బ్యాన్ చేసింది, అంతేకాదు Vellore Insitute of Technology (VIT) కూడా వాళ్ళ క్యాంపస్‌లో వాడకూడదు అని బ్యాన్ చేసారు. ఈ గేమ్ ప్రభావం ఇంతేనా అనుకుంటే పొరపాటే, March 4వ తేదీ హైదరాబాద్‌లో, తన తల్లి PUBG ఆడనివ్వలేదని, పదవ తరగతి చదివే కుర్రాడు ఆత్మహత్య చేసుకున్నాడు. March 12 న గజ్వేల్‌లో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య. జగిత్యాలలో 20 ఏళ్ళ కుర్రాడు అదేపనిగా సెల్ చూస్తూ 40 రోజులు గేమ్ ఆడి చివరకు మెదనరాలు దెబ్బతిని చనిపోయాడు. అతని హాస్పిటల్ వీడియో అప్పట్లో social mediaలో వైరల్ అయింది. బెంగుళూర్‌లో 'పబ్‌జీ'కి బానిసైన ఓ ఇంటర్ విద్యార్థి ఏకంగా పరీక్షల్లో దాని గురించి రాసి ఫెయిల్ అయ్యాడు. 'పరీక్షాపే చర్చ' కార్యక్రమంలో భాగంగా దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. మధుమిత సేన్ గుప్తా అనే మహిళ మోదీతో మాట్లాడుతూ. 'నా కుమారుడు తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఇదివరకు తను చదువుల్లో ముందుండే వాడు. కానీ ఇటీవలి కాలంలో గేమ్స్‌కు ఆకర్షితుడై చదువుల్లో వెనకబడ్డాడు. గేమ్స్ మాన్పించడానికి నేను ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింద'ని తెలిపారు. దీనికి పరిష్కారం చూపాలని మోదీని కోరారు. ఇలా చెప్పుకుంటూపోతే ఈగేమ్ ఎంత ప్రమాదకరమో అర్థం అవుతుంది.

అసలేంటి! ఈగేమ్ ఎందుకు, దేనికి అంతగా బానిసలవుతున్నారు ? తమను తాము చంపుకునేంత ఏముంది ఈ గేమ్‌లో? ఇందులో ఉండే ప్రధానమయిన అంశం ఒకరినొకరు కాల్చుకుంటూ, చంపుకుంటూ పోవడమే, కొంతమంది జట్టుగా కలిసి కూడా అలాంటి వేరే గ్రూప్స్‌తో పోటీపడి రెండు గ్రూప్‌లు కాల్చుకుంటూ చంపుకుంటూ పోతు చివరకు ఎవరు ఎక్కువ మందిని చంపితే వారే గెలిచినట్లు. ఈ గేమ్ ఎక్కువ ఆడేవారిలో విపరీతమయిన స్వభావం కొద్దికొద్దిగా పెరిగి చివరకు ఇది ఆడకుండా ఉండలేని స్థితికి వచ్చేస్తారు. అందుకే ఒకసారి అడిక్ట్ అయితే ఇంక దీని నుండి బయటకు రావడం చాల కష్టం. క్యాంపస్ హాస్టల్లో ఉంటూ, తల్లితండ్రులకు దూరంగా ఉంటు, రూమ్స్‌లో ఫ్రీవైఫై చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండే స్టూడెంట్స్ గురించి ఇంక చెప్పనక్కర్లేదు. రోజంతా చదువు సంధ్యా మానేసి ఇదేపని వాళ్లకి.

ఇప్పటికే అర్థంమైఉంటుంది ఈ గేమ్ ఎంత డేంజరస్ అని. ఒకవేళ ఇప్పటివరకు మీకు ఈ గేమ్ గురించి తెలియకపోతే ఇక మీదట కూడా తెలుసుకోకపోవటమే మంచిది, ఒకసారి ఆడిచూస్తాను అనుకుంటే ఇక మీపని అంతే. కాబట్టి ఇది ఒక ఊబిలాంటిది, దీని జోలికి వెళ్లకపోవటమే మంచిది. ముఖ్యంగా విద్యార్థులూ! ఇది చాల ప్రమాదకరమయిన గేమ్, దయచేసి దీని జోలికివెళ్ళొద్దు, మీ ఫ్రెండ్స్ ఆడుతున్నారు అని, వాళ్ళ టీంలో జాయిన్

అవమన్నారనో అసలు వెళ్ళద్దు. ఒకవేళ ఇప్పటికే అడిక్ట్ అయుంటే, సాధ్యమయినంత త్వరగా బయటకి రావడానికి ప్రయత్నం చేయండి. మీ MPC అన్నవాళ్ళతో, లేదా మీ మెంటర్స్‌తో డిస్కస్ చేసి, దేవుని సహాయాన్ని అడుగుతూ దీని నుండి బయటకు రండి. సాతానుడు ఈ జనరేషన్ స్టూడెంట్స్ మీద వేసిన అతిభయానకమయిన బాణం PUBG. ఒకవేళ ఇది నీమొబైల్లో ఉంటె వెంటనే డిలీట్ చేయండి. డిలీట్ చేయకుండా ఉంటూ నేను ఆడకుండా కంట్రోల్ చేసుకుంటాను అనుకుంటే అది వెఱ్ఱితనమే. 2 తిమోతి 2:22 నీవు యవనేచ్ఛల నుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము.

చివరగా తల్లితండ్రులకు ఒకమాట.... మీ పిల్లలు మొబైల్లో ఎం చేస్తున్నారో చూడండి, వారితో స్నేహంగా ఉండండి, వారితో ఎక్కువ టైం గడపండి, అన్నిటికంటే ఎక్కువగా దుష్టుడు వారిని ముట్టకుండా ప్రతిరోజు తప్పక వారి గురించి ప్రార్థన చేయండి.

– సహో. టి. రామకృష్ణ,
కూకట్‌పల్లి జోన్, హైదరాబాద్

# TRAILS

*- but He is sovereign*

No matter what trails come our way,
God will see us through each day.
If only we'll put our trust in Him,
The light of His love
will never dim.
Don't ever think that
He's forgotten you,
It's just, sometimes,
we need test or two.
For, we'll never be able
to help our brother,
If we're never tested,
one way or another.
Never ask the Lord
for an easy road,
But only for strength
to carry your load.
For through your sorrows,
you will find,
The Lord is with you,
He's loving and kind.
And, when your trails have all gone away,
"I've been there, too," is what you can say.
For, there'll be times
when someone you meet,
Will praise God to walk in the steps of your feet.

- Collection




# తరచుగా అడిగే ప్రశ్నలు

## "నాయకత్వము"

**1. నాయకత్వము, సేవా నాయకత్వము, ఆత్మీయ నాయకత్వము ఈ పదాలన్నీ సమాన అర్థాన్ని యిస్తాయా ?**

జ. నాయకత్వము ప్రభావితం చేసేది. అబ్రాహాము, మోషే, యెహోషువా, దావీదు, యేసుక్రీస్తు, పౌలు యొక్క నాయకత్వము మనుషులను, జీవన విధానమును, నాగరికతను ప్రభావితం చేసింది. ప్రతి మనిషి దేవుని స్వరూపంలో సృష్టింపబడి సాధారణ నాయకత్వపు లక్షణములు కలిగి ఉంటాడు. కానీ సేవా నాయకత్వము, ఆత్మీయ నాయకత్వము భిన్నమైనవి. ఇవి సాధారణ, ఆత్మీయ లక్షణముల మేలు కలయిక. యేసుక్రీస్తు జీవితం లోనికి తొంగి చూచినప్పుడు శిష్యులను తర్ఫీదు చేయడం, జనులపై కనికరపడి ఆహారం సమకూర్చడం, తన పని నిమిత్తం శిష్యులను ఇద్దరిద్దరిగా పంపించడం, దేవాలయంలో వ్యాపారం చేస్తున్న వారిని తరిమి వేయడం. శిష్యుల పాదాలు కడగడం, గెత్సెమనె తోటలో తండ్రి చిత్తానికి లోబడడం. పునరుత్థానుడుగా శిష్యులను ధైర్యపరచడం చూస్తాము. ఆయన జీవితం సేవా నాయకత్వమునకు, ఆత్మీయ నాయకత్వమునకు మాదిరిగా ఉన్నది. నాయకుడు ప్రజలను నడిపిస్తారు. ఆత్మీయ నాయకుడు మార్గము చూపి ఆ మార్గములో దేవుని పద్ధతిలో ప్రజలను నడిపిస్తాడు.

**2. నేటి తరమును నడిపించుటలో ఆత్మీయ నాయకుడు ఎదుర్కొనే సవాళ్ళు ఏవి? వాటిని అధికమించడం ఎలా?**

జ. సవాళ్ళు :

- అధికమించలేనంతగా నాగరికతా ప్రభావానికి లోనుకావడం
- ప్రతి విషయమును తేలికగా తీసుకోవడం
- పాపం విషయంలో సున్నితత్వమును కోల్పోయిన జీవితం
- దేవుని కంటే సొంత నైపుణ్యాలపై ఆధారపడడం
- వాక్యధ్యానం, ప్రార్థన, సహవాసలేమి
- మాదిరి జీవితాల కొదువ

ప్రభువును పోలి మాదిరి జీవితాన్ని జీవించే ఆత్మీయ నాయకుడు మాత్రమే మనుషులను మలచగలడు. మాదిరి జీవితమే ఈ సవాలుకు జవాబు.

**3. 'తటస్థ వైఖరి' 'సభ్యులను తృప్తి పరచుట' ఈ విషయాలలో ఆత్మీయ నాయకుని విధానము ఏమిటి ?**

జ. సంఘ చరిత్రలో పేతురు, యోహాను దేవుని మాట వినుట దేవుని దృష్టికి న్యాయమని తేల్చిచెప్పారు. దేవుని మాట వినుటకు తీర్మానించుకున్నారు. దేవునికి మనుష్యులకు తటస్తంగా ఉండడం ఆత్మీయ నాయకత్వంలో వీలు కాని పని. ప్రజలను దేవుని విధానములో నడిపించుటలో పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు యొక్క సున్నితత్వము కలిగి ఆత్మీయ నాయకుడు నడుచుకోవాలి. మోషే, యెహోషువా జీవితాలు మనకు మాదిరి.

**4. పరిపాలనా విధానములో నాయకత్వము, పరిచర్యా విధానములలో నాయకత్వమును ఏవిధంగా వివరించవచ్చు?**

జ. ఒక జనసమూహమును లేక ఒక సంస్థను నడిపించుటలో సామర్థ్యము కలిగి ఉండుటను పరిపాలనా విధానములో నాయకత్వమని చెప్పవచ్చు. దేవుని పద్ధతిలో, ఆత్మీయ విషయాలలో ప్రజలను నడిపించుటను పరిచర్యా విధానంలో నాయకత్వమని వివరించవచ్చు. సంస్థను నడిపించుట, ఆత్మీయ విషయాలలో ప్రజలను నడింపిచుట దేవుని పద్ధతితో ముడిపడి ఉన్నప్పుడు యేసుక్రీస్తు అడుగులను అనుసరించడం నాయకునికి తప్పనిసరి.

**5. ఆదర్శవంతమైన నాయకుని లక్షణాలేవి ?**

జ.
- దర్శనం కలిగి ఉండుట.
- దేవుని విధానంలో నడిపించే సామర్థ్యం
- సవాళ్ళను ఎదుర్కొనే ధైర్యం
- దేవుని సార్వభౌమాధికారానికి లోబడుట
- భవిష్యత్తును అంచనా వేయుట
- యథార్థత
- మారే కాలానికి మారని వాక్యాన్ని అందించే సత్తా.

– వి.వి. డెస్క్

PUZZLE

# యెహోషువ (1-12 అధ్యాయాలు)




**అడ్డం :**

3. ఇశ్రాయేలీయులలో ముప్పైఆరుమంది మనుష్యులు చనిపోవడానికి కారణం ఎవరు ?
4. రాహాబుకు వేగులవారు ఇచ్చిన సూచన ఏమిటి ?
6. “ఆకోరులోయ” కు మరొక పేరేమిటి?
8. యెహోషువ గ్రంథంలో ప్రస్తావించబడిన యెహోవా గుణలక్షణం ఏమిటి ?
10. “ఉప్పు సముద్రము” నకు మరొక పేరేమిటి?
11. యెహోషువ గిల్గాలులో పంద్రెండు రాళ్ళను నిలువబెట్టించిన నెల ఏది ?
12. ఇశ్రాయేలీయులు యెరికో ప్రాకారం చుట్టూ ఎన్ని సార్లు తిరిగినప్పుడు ప్రాకారం కూల్చబడినది ?

**నిలువు :**

1. యెహోషువ గ్రంథంలో వ్రాయబడిన ప్రాముఖ్యమైన నది ఏది ?
2. గిబియోనీయులు సంహరింపబడిన ప్రదేశం ఏది?
3. నీళ్ళు ఏకరాశిగా నిలిచిన ప్రదేశం ఏది?
5. యాజకులకు, ఇశ్రాయేలీయులకు శ్రేష్టమైనది ఏది?
7. యెహోషువ ప్రార్థనకు లోబడిన సృష్టములు ఏవి ?
9. జెరహు మనుమని పేరేమిటి?
10. అమోరీయుల రాజు పేరేమిటి?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్ జోన్, హైదరాబాద్

## ఏప్రిల్'19 పజిల్ జవాబులు

నిలువు :

2. నక్షత్రము
3. పూరీము
4. యెకొన్యా
6. తాకీదులు
8. నీసాను, సేవాను, తెబేతు, అదారు
9. అహష్వేరోషు
10. హామాను
13. పురుషుడు

అడ్డం :

1. నూట ఎనభై
4. యెరూషలేము
5. అరీదాతా
7. బెన్యామీనీయుడు
9. అబీహాయిలు
11. మెమూకాను
12. బిగ్తాను, తెరేషు
14. ఎస్తేరు
15. అగాగీయుడు
16. షెతారు

విజేతలు

1. యం. ప్రియా శశికిరణ్, యల్.బి.నగర్
2. యన్. శ్యామల అమర్, నాచారం జోన్
3. పార్వతి సాంబిరెడ్డి, సంగారెడ్డి
4. జి. ప్రశాంతి వేణు, వరంగల్

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో!"** – ఎస్తేరు 4:14

ప్రియమైన యు.ఇ.యస్.ఐ.–టి.యస్. సభ్యులందరికి ప్రభువైన క్రీస్తునామములో శుభములు.

ఎస్తేరు గ్రంథము పరిశీలిస్తే, జరిగిన సంఘటనలన్నిటినిబట్టి, ఎస్తేరు పట్ల దేవుడు ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి వున్నట్లుగా గమనించగలము. మొర్దెకై ద్వారా, దేవుడు తాను ఎస్తేరును షూషను కోటలోని రాజనగరకు తీసుకొచ్చిన ఉద్దేశమును, ఒకవేళ తాను నెరవేర్చకపోతే దేవుడు వేరే వారిని ఉపయోగించుకుంటాడు అని చాలా స్పష్టముగా తెలియజేశాడు. అదే సమయములో ఎస్తేరు కూడా తాను ఉన్న పరిస్థితులను బట్టి దేవుడు ఇచ్చిన జ్ఞానముతో ప్రమాదాన్ని కూడా ఎదుర్కొనడానికి ముందుకు వచ్చినట్లుగా ఎస్తేరు 4:16లో చూస్తాము. తన ప్రజలను కాపాడటానికి తన ప్రాణమును కూడా లెక్క చేయకుండా ముందుకు వచ్చింది. మన స్థితిగతులను (అవి ఆత్మీయమైనా లేక ఈ లోక పరమైనవి అయినా) ఎలా మార్చి, మనకు ఈ తెలంగాణా రాష్ట్ర విద్యార్థి పరిచర్యను అప్పగించిన విషయాన్ని ఆలోచిద్దాము. అదేవిధముగా మన పూర్వీకుల త్యాగాలను గుర్తు చేసుకుందాము. పరిచర్యలో ఇప్పటి పరిస్థితులకు అనుగుణముగా, అవసరాలలో మన పాత్ర ఏమిటో, "…. ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో!" అని మొర్దెకై ఎస్తేరుతో అన్నమాటను గుర్తుచేసుకుందాం. మన స్థానములో వేరే వారిని దేవుడు ఉపయోగించుకోవలసిన పరిస్థితి రాకుండా తగిన విధముగా ఆయన పరిచర్య అభివృద్ధి కొరకు ప్రార్థిద్దాం మరియు స్పందిద్దాము.

**స్తుతించండి :**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. స్టడీ సెంటర్ 2nd phase మొదటి స్లాబ్ April 18న పూర్తి చేయబడినదాన్ని బట్టి
3. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ ఆడిటింగ్ పూర్తి చేయబడాన్ని బట్టి

ప్రార్థించండి :

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7 లక్షల కొరకు
2. 2019–2020కి అవసరమైన నూతన బడ్జెట్ కొరకు,
3. మన స్టాఫ్‌కి జీతములు పెంచడానికి అవసరమైన ఆర్థిక వనరులకొరకు
4. స్టడీ సెంటర్ 2nd phase రెండవ స్లాబ్ గురించి, డైనింగ్ హాల్ మరియు మీటింగ్ హాల్ పనులకు అవసరమైన మొత్తము రూ. 60 లక్షల గురించి.

ప్రశ్న 7: ప్రతినెలా వచ్చే అమౌంట్‌ని రాష్ట్ర/నేషన్/ స్థానిక అవసరాలకు ఎంత పంపించాలి?

జవాబు: సాధారణముగా 60% రాష్ట్ర అవసరాలకు 30% నేషనల్‌కి పంపి మిగిలిన 10% స్థానిక అవసరముల కొరకు ఉపయోగించాలి.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

| TS MONTHLY REQUIREMENT -- 7 Lacs | | | |
|---|---|---|---|
| APRIL'19 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Fund | 4,67,076 | Field Staff Salaries | 4,15,030 |
| Staff Support | 57,000 | Office Staff Salaries | 41,862 |
| Excess of Expenditure Over Income | 22,034 | Office Rent&Maintenance | 12,800 |
| | | Repairs & Maintenance | 12,418 |
| | | Staff Training | 20,000 |
| | | Bihar | 16,000 |
| | | TS - EGF | 3,000 |
| | | UESI | 25,000 |
| Total | 5,46,110 | Total | 5,46,110 |

# నీ ప్రేమతో నింపివేయుము

మాదిరిని చూసి నేర్చుకునే రోజులు ఎప్పుడో మరిచాను
ఇప్పుడు అంతా నా సొంత స్వార్థాలపైనే నిలిచాను
సమరయుడు చేసిన సహాయాన్నిచూసి
అలా ఉండాలని బల్లగుద్ది చెబుతాను
కానీ...
నావంతొచ్చేసరికి లేవీయుడిలా ప్రక్కకెళ్లిపోతాను !
ప్రార్థించుట, పఠించుట పట్టువిడక చేస్తాను
కానీ...
ప్రక్కవాళ్ళ అవసరాలలో పట్టనట్టు ఉంటాను!
అయ్యో ! ప్రేమలేని నిర్జీవ జీవితం జీవిస్తున్నాను, స్వార్థ వైఖరిలో నడుస్తున్నాను
ఓ... కరుణామయా ! నీ కల్వరి ప్రేమతో నన్ను అభిషేకించుము
నన్నొక ప్రేమపిపాసిగా మార్చివేయుము
నరనరాన నీప్రేమ మాధుర్యాన్ని ప్రవహింపచేయుము
ఇతరుల బాధను నా బాధగా భావించే భారమును దయచేయుము
కొండలను సైతం పెకిలింపగల విశ్వాసం ఉన్నా! ప్రేమ లేనివాడనైతే, నేను వ్యర్థుడనే కదా !
అయ్యో ! ప్రేమలేని నేను నీ ప్రేమను ఎలా ప్రకటింపగలను!?
ప్రేమామయా ! నేరం చేయకపోయినా సిలువ మరణం పొంది
తన ప్రేమను చూపిన యేసు వలె నన్నునూ మార్చివేయుము.
తన జీవితంలో క్రూరమైన శ్రమలను అనుభవిస్తూ కూడా,
ప్రతిదినం ప్రయాసతో ప్రాకులాడుతూ ప్రేమను ప్రకటించిన పౌలు వలె నన్నునూ
మార్చివేయుము.
నీ ప్రేమకై అంగలారుస్తున్నఈ ప్రేమ హీనుడి మొరను వినుము దేవా !
ప్రేమామయా కేవలం నీ ప్రేమతోనే నను నింపివేయుమయా !

– రాజు గురుకుంట్ల
ఖైరతాబాద్ జోన్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.